# కొన్ని ముఖ్యమైన అంశములు

**(1). హనోకు వారు, ఏలియా వారు మరణము పొందారా? లేదా?**

(1). "................................. నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను". ఆ.కా. 2:17.

(2). "............ ఆదాము నందు అందరు ఎలాగు మృతిపొందుచున్నారో (15:22) ..................... రక్త మాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొననేరవు (15:50) ..........." 1 కొరింథీ. 15:20-54.

పైలేఖనాలను బట్టి ఆదాము నుండి పుట్టిన వారందారికి చావు తప్పదని ఋజువైనది. కావున "హనోకు వారు, ఏలియా వారు చనిపోయినారని" గ్రహించండి. ఋజువులు చూడండి.

**హనోకు వారు:** "లెమెకు" ఒక పడుచు వానిని (అంటే హనోకు వారిని) చంపానని తన ఇద్దరు భార్యలకు చెప్పాడు. చదవండి ఆదికాండము 4:19-24. లెమెకు చంపిన పడుచు వాని వయస్సు 365 సంవత్సరము చదవండి ఆదికాండము 5:21-24.

**ఏలియా వారు:** "ఏలియా" వారు 929 BCE లో చనిపోయారు (2 రాజులు 1:1-18; 2:1-18). 920 BCE లో యెహోరాము వారికి ఉత్తరము వ్రాసారు (2 దినవృత్తాంతములు 21:12-20). దేవుని వాక్యము ఇన్ని రకాలుగా వ్రాయబడినదని మరచి పోవద్దు. తెలియకపోతే పోతారు - 2 పేతురు 3:15-17.

(a). దేవుని వాక్యం - ఛాయ గా వ్రాయబడినది (హెబ్రీయులకు 10:1).

(b). దేవుని వాక్యం - అలంకారము గా వ్రాయబడినది (గలతీ. 4:24-31).

(c). దేవుని వాక్యం - ఉపమానము గా వ్రాయబడినది (మత్తయి 13:10-15).

(d). దేవుని వాక్యం - మర్మము గా వ్రాయబడినది (1 కొరింథీ. 2:7-14; కొలొస్స. 2:1-7; ఎఫెసీ. 3:3)

(e). దేవుని వాక్యం - సామెత గా వ్రాయబడినది (యోహాను 16:25; ని.కా. 23:120-21).

(f). దేవుని వాక్యం - దృష్టాంతము గా వ్రాయబడినది (1 కొరింథీ. 10:11)

(g). దేవుని వాక్యం - స్పష్టము గా వ్రాయబడినది (ని.కా. 20:1-6; కీర్తనలు 119:140).

కనుక ఉన్నది ఉన్నట్లు నమ్మక (ఎఫెసీ. 4:20-21) ఆత్మ ద్వారా (రోమా 8:9-14) సమస్తాన్ని పరిశీలించి సత్యాన్ని (యోహాను 5:35-35) ఆపైన సర్వ సత్యాన్ని నమ్మండి (యోహాను 16:13; 1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12; పిలిప్పీ. 4:8-9; తీతు 2:12-15), లేకుంటే ఆత్మీయంగా

చంపబడతారు (లూకా 19:27; 2 పేతురు 3:15-17)! **హనోకు** వారి గురించి WWW.YHWHCALENDAR49.COM లో 18వ పేజీ నుండి 27వ పేజీ వరకు మరియు 180వ పేజీ లోను చూడండి. ఏలియా వారి గురించి 86 - 87వ పేజీ వరకు చూడండి. కనుక "హనోకు వారు, ఏలియా వారు" మన వలె మనుష్యులైనందున ఆదాము యొక్క పిల్లలైనందున "హనోకు వారు, ఏలియా వారు కూడా మన వలె మరణించారు (ఆదికాండము 2:17 = 1 కొరింథీ. 15:22). ఇక నుండి ఎవరైనా "హనోకు వారు, ఏలియా వారు దేవుని రాజ్యములో ఉన్నారని, మళ్లీ వచ్చి బోధించి చనిపోయి సమాధి చేయబడతారని" ఎవరైనా బోధిస్తే అది దుర్బోధని గ్రహించండి!

## (2). "మెస్సియా" వారు 3 రాత్రులు, 3 పగళ్లు భూగర్భములో ఉన్నారా లేదా?

"........................ ప్రవక్తయైన యోనాను గూర్చిన సూచక క్రియయేగాని మరి ఏ సూచక క్రియయైనను వారికి అనుగ్రహింపబడదు. యోనా మూడు రాత్రింబగళ్లు తిమింగలం కడుపులో ఎలాగుండెనో అలాగు మనుష్యకుమారుడు మూడు రాత్రింబగళ్ళు భూగర్భములో ఉండును". మత్తయి 12:38-40; యోనా 1:17. 3 రాత్రులు, 3 పగళ్లు అర్ధం కాని మీకు దేవుని ఆత్మ లేదని తెలియుచున్నది.

(A). 5 PM లోపులో బుధవారం 13 మే AD/CE 33: సమాధి చేసారు - యోహాను 19:42.

(B). 6 PM బుధ., 13 మే CE33 నుండి 6 PM గురు., 14 మే CE 33: మహా విశ్రాంతి దినము లూకా 23:56

(C). 6 PM గురు., 14 మే CE 33 నుండి 6 PM శుక్ర., 15 మే 33: సుగంధములు కొన్నారు - మార్కు 16:1

(D). 6 PM శుక్ర., 15 మే 33 నుండి 6 PM శని.,16 మే 33: సబ్బాత్ పాటించారు - లూకా 23:56.

(E). 5 PM లోపులో శనివారం16 మే AD/CE 33 నాడు "మెస్సియా" వారు పునరుద్ధానుడైనారు.

(F). 6 PM శనివారం 16 మే AD/CE 33 తర్వాత అనగా ఆదివారం నాడు "మెస్సియా"వారిని చూచుటకు సమాధి వద్దకు వెళ్లారు (లూకా 24:1-6; మత్తయి 28:1). శిస్యులకు గలిలయలో కొండమీద కనిపించారు (అపో.కా. 10:40-41; మత్తయి 26:32; 28:16). గమనిక: 6 PM శనివారం 16 మే AD/CE 33 తర్వాత ఆదివారము ప్రారంభమగును. "మెస్సియా" వారి మరణము www.yhwhcalendar49.com లో Yahweh's Clock లో **800వ పేజీ లో** చూడండి. 3 రాత్రులు, 3 పగళ్ళు www.apostolicfoundation.com లో చూడండి. DAWN (డాన్) అను పదమును మలి సంధ్య అని లేక సూర్యాస్తమయము తర్వాత అని తర్జుమా చేయక సూర్యోదయము లేక తెల్లవారుచుండగా అని తర్జుమాచేసారు (మార్కు 16:2; మత్తయి 28:1). ఇవి అర్ధంగాక చదువులేనివారు, చదువుకొన్న అస్థిరులు ఆత్మీయముగా చనిపోయారు (2 పేతురు 3:15-17).

### (3). శత్రువులను పాద పీఠముగా చేయుట అంటే ఏమిటి?

**శత్రువులు:** (1). శత్రువు అంటే సాతాను .................................................................... (మత్తయి 13:24-26).

(2). శత్రువు అంటే మరణము ............................................................................................... (1 కొరింథీ. 16:26).

(3). లోక స్నేహం చేసేవారు దేవుని శత్రువులు ..................................................................... (యాకోబు 4:4).

(4). "................ఏలయనగా మనము శత్రువులము అయిఉండగా ". రోమా 5:6-11; కొలొస్స.1:21-23.

(5). "...........ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి శత్రువై యున్నది..... ". రోమా 8:5-14.

(6). "అనేకులు క్రీస్తు శిలువకు శత్రువులు .... నాశనమే వారి అంతము ..............." పిలిప్పీ. 3:17-20.

**పాదపీఠము:** (a). ".......... కోప దినమందు అయన తన పాదపీఠమును జ్ఞాపకము చేసుకొనకపోయెను". వి.వా. 2:1. (b). "అయన నివాస స్థలములకు పోదము రండి. అయన పాదపీఠము ఎదుట సాగిలపడుదము రండి. "యావె", లెమ్ము నీ బలసూచక మైన మందసముతో కూడా రమ్ము నీ విశ్రాంతి స్థలములో ప్రవేశించుము." కీర్తనలు 132:7-8. (c). "................. అప్పటినుండి తన శత్రువులను తన పాదపీఠముగా చేయబడువరకు కనిపెట్టుచు దేవుని కుడి పార్శ్యమున ఆసీనుడాయెను." హెబ్రీ. 10:12-13.

(d). "............ నేను నీ శత్రువులను నీ పాదములకు పాదపీఠముగా చేయు వరకు నా కుడి పార్శ్యమున కూర్చుండుము............." హెబ్రీ. 1:13; కీర్తనలు 110:1.

(e), ".......... అయన పాదపీఠము ఎదుట సాగిలపడుడి ............". కీర్తనలు 99:5.

(f). "........మన దేవుని పాదపీఠమునకును విశ్రమస్థానముగా ఉండుటకు ...........". 1 ది .వృ. 28:2.

**గమనిక:** పైనున్న లేఖనాల ప్రకారం, **పాదపీఠంగా చేయబడుట** అంటే "యావె వారు ఎన్నుకొన్న ప్రజలను అయన రాజ్య వారసులుగా చేయు వరకు" అని అర్ధము. పాదపీఠముగా చేయబడేది AD/CE 2136 లోనే అనగా రెండవ రాకడ వచ్చినప్పుడే (యెహేజ్కేలు 43:7-9 = ప్రకటన 19:10-21; 20:1-6). పాదపీఠముగా చేయబడుటకు "యావె" వారు ఏర్పర్చుకొన్నారో లేదో చూచుకొండి.

### (4). మీరు పొందిన బాప్తిస్మము లేఖనాలలో ఉన్నదా ?

(1). "కాబట్టి మీరు వెళ్ళి ............................. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు ....................................." మత్తయి 28:19-20.

(2). "............................. యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి ........................." అపో.కా. 2:38.

(3). "యేసు క్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను". అపో.కా. 10:48.

(4). "వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము మాత్రము పొందియుండిరి". అపో.కా. 8:16.

(5). "క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము అయన .......................". రోమా 6:3.

(6). " క్రీస్తు లోకి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొన్నారు .............". గలతీ. 3:27.

(7). "............. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను .............................". అపో.కా. 4:12; 22:16.

పై లేఖనాల ప్రకారము అపొస్తలులు "యాషువ మెస్సియా" నామమున బాప్తిస్మము ఇచ్చారు. మత్తయి 28:19 యొక్క అర్థం "యాషువ మెస్సియా" అని అపొస్తలులు గ్రహించారు (లూకా 24:44-53). మీరు "తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు" నామమున బాప్తిస్మము పొందుట వలన మీరు పొందిన బాప్తిస్మము సరైనది కాదని, చెల్లదని ఋజువైనది. నిత్యజీవము పొందాలంటే అపొస్తలుల బోధ ప్రకారం, సహవాసము ప్రకారం జీవించండి (అపో.కా. 2:38-42) లేకుంటే మీరు మోసపోయినట్లే (మత్తయి 7:23; గలతీ. 5:25).

**బాప్తిస్మము** రక్షిస్తుందా (మత్తయి 3:13-16; 1 పేతురు 3:20; అపో.కా. 22:16)? మారుమనస్సు రక్షిస్తుందా (అపో.కా. 2:38)? చిలరింపు బాప్తిస్మము ఎందుకు రక్షించదు (గలతీ. 1:6-10)? అనే ప్రశ్నలు/తలంపులు సాతాను తలంపులు (2 కొరింథీ. 2:11). నీతి ప్రకారం (మత్తయి 3:13-16) నడవాలంటే ముందు సరైన మారుమనస్సు (తీతు 3:1-7; అపో.కా. 11:18) పొందండి ఆపై సరైన బాప్తిస్మము పొందండి లేకుంటే మోసపోయినట్లే (2 యోహాను 9-10)! ఉదాహరణ: జనవరి - 1 క్రొత్త సంవత్సరమని "యావె గ్రంథములో" వ్రాయబడలేదు, ఇది జానస్ దేవతకు గుర్తు కాదా ?

## (5). మీరెవరికి అంటుకట్టబడినారు?

(1). "...అడవి ఒలీవ కొమ్మవై యున్న నీవు వాటి మధ్యన అంటుకట్టబడి......... ". రోమా 11:13-23.
(2). "................... ఆ దినములలో ఆయా భాషలు మాటలాడు అన్యజనులలో పదేసిమంది ఒక యూదుని చెంగు పట్టుకొని (నీతివస్త్రాలు = నీతిక్రియలు = ప్రకటన 19:8-9 = గలతీ. 2:14) - దేవుడు మీకు తోడుగా ఉన్నాడను సంగతి మాకు వినబడినది గనుక మేము మీతో వత్తుమని చెప్పుదురు". జెకర్యా 8:23. గమనిక: అందుకే చదవండి అపో.కా. 13:40-48; 2 థెస్సలొ. 2:9-13.

(3). "............. రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది...........................". యోహాను 4:20-24.
(4). "........................... అన్యజనులు యూదుల వలె ప్రవర్తింపవలెనని యెందుకు బలవంతము చేయుచున్నావు?". గలతీ. 2:14. గమనిక: చదవండి అపో.కా. 13:40-48; 2 థెస్సలో. 2:9-13.

(5). "........... ఈ దినములైన తర్వాత నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను చేయబోవు నిబంధన యిదే, వారి మనస్సులలో నా ధర్మవిధి (అపో.కా. 26:23 + 2 యోహాను 9 + ఎఫెసీ. 2;20-22) ఉంచెదను, వారి హృదయముమీద వ్రాసెదను; "యావె" వాక్కు ఇదే". యిర్మియా 31:31-34.
(6). "……............ జగత్తు పునాది వేయబడక మునుపే ....... ఏర్పరచుకొనెను............". ఎఫెసీ. 1:1-14.

పైనున్న లేఖనాల ప్రకారం ధర్మశాస్త్రమును, ప్రవక్తల బోధలను, "మెస్సియా" వారి బోధలను, అపొస్తలుల బోధలను జగత్తు పునాదికి ముందు ఏర్పర్చబడినవారి హృదయం మీద వ్రాసారని, మనస్సులో ఉంచారని తెలియుచున్నది. కావున "మీరు ఏర్పరచబడిన ఇశ్రాయేలీయులకు అంటుకట్టబడకపోతే - మీరు విశ్రాంతి దినమును, పస్కా పండుగలను, మొదలగు వాటిని పాటించలేరు" (1 కొరింథీ. 5:6-8; 16;7-9; అపో.కా. 26:23; 18:20-21 రోమా 2:26-29; 3:31; కొలొస్స. 2:16-17; గలతీ. 3:21; 5:3; 2:14; మత్తయి 5:20; 23:23; 19:16-22). మీరు పిలువబడినవారైతే (మత్తయి 22:14 = మార్కు 9:38) ఆదివారమును పాటిస్తారు, జనవరి - దేవతను వెంబడిస్తారు, లెంట్ పాటిస్తారు, సకల అన్య ఆచారాలు పాటిస్తారు (యూదా 4-19; 2 పేతురు 2:1-22; మత్తయి 13:24-25, 39), ఎంతైనా మీరు సాతాను సంతానము కదా, తప్పదు, మీ తండ్రిని - వెంబడించాలి , తప్పదు (యోహాను 5:37-47; 8:37-47; 10:5-27)! బాగా చదవండి అపో.కా. 13:40-48. అనేకులు సాతానుకు అంటుకట్టబడినారు గనుక సాతాను బోధలు చేస్తున్నారు (1 తిమోతి 4:1-2). ఉదాహరణకు: జనవరి 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్ మొదలగు దేవుని గ్రంధములో లేని బోధలు సాతానువి కావా? వ్రాయబడిన పండుగలను చేస్తున్నారా (1 కొరింథీ. 5:6-8)? Etc.

### (6). మధ్యాకాశంలో ఏడేండ్లు విందు నిజమా?

"............. క్రీస్తు నందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము..................". 1 థెస్సలో. 4:13-18.

**గమనిక:** జనవరి - 1, లెంట్, గుడ్ ఫ్రైడే, శుక్రవారం - శిలువవేయబడిన దినము, ఈస్టర్, ఆదివారం - పునరుద్ధానదినము, డిసెంబర్ నెలలో - శీతాకాలంలో క్రీస్తు వారి జననము, లెంట్

లెక్క, బర్త్ డే లెక్క, మ్యారేజ్ డే లెక్క, సంవత్సరీకం లెక్క మొదలగు వాటికి "యావె" గంధంలో (యెహోవ గ్రంధము) ఆధారము లేనట్లే "మధ్యాకాశంలో ఏడేండ్లు విందు" అనేదానికి లేఖన ఆధారం లేదు. "దున్నపోతు ఈనిందంటే - దూడను కట్టేయండనే" సామెతలాగే సాతాను పిల్లలు అనగా గురుగులు దేవుని గ్రంధంలో లేని ప్రతీ దానిని నమ్మేస్తారు. పైగా ఎన్ని ఋజువులిచ్చినా నమ్మరు (అపో.కా. 13:40-48). కనుక మధ్యాకాశంలో ఏడేండ్లు విందు లేదు. 666 ముద్ర ఉండే కాలములో అనగా AD 2132 నుండి CE 2136 మధ్య సంఘము శ్రమలను అనుభవిస్తాది (ప్రకటన 12:17). సంఘము 666 ముద్రకు ముందు ఎత్తబడుతుందనే బోధ సాతాను బోధ. AD/CE 2129 నుండి 2132 వరకు మోషే, ఏలియా వారికున్న ఆత్మతో బోధిస్తారు (ప్రకటన 11:1-12). కనుక "మధ్యాకాశంలో ఏడేండ్లు విందు" లేదు (2 కొరింథీ. 4:1-4).

### (7). భూమిలోనుండి వచ్చిన మరియొక క్రూరమృగము:

"మరియు భూమిలోనుండి మరియొక క్రూరమృగము పైకివచ్చుట చూచితిని ................ ". ప్రకటన 13:11-18. ఈ క్రూరమృగము - అబద్ధ ప్రవక్త కు అనగా క్రీస్తు విరోధికి గుర్తు అంతేగాని అమెరికా కాదు చదవండి ప్రకటన 19:20 ను దానియేలు 2:44 తో పోల్చండి. మునుపున్న క్రూరమృగమే మళ్ళీ వస్తుంది తప్ప మరొక మృగము రాదు. ఈ మృగము AD/CE 2132 లో వస్తుంది (అపో.కా. 4:27-28; ఎఫెసీ. 1:1-14). దానియేల్ వారికిచ్చిన దర్శనములో 4వ మృగమే తప్ప 5వ మృగములేదు. కావున 666 ముద్ర ఉన్నపుడు రెండు మృగములు ఉండవు! ఆయా రకాలైన అబద్ధ బోధలను నమ్మే వారిని - సర్ప సంతానమంటారు (హెబ్రీ. 13:9; గలతీ. 1:6-10).

### (8). 49 సంవత్సరములు లెక్కించవలెను:

49 సంవత్సరములను - లెక్కించమని ఆజ్ఞాపించబడితే (లేవీయకాండము 25:8-9) అలా లెక్కించి నెల ప్రారంభదినములను, పండుగలను చేయకుండా గ్రీకుల ప్రకారం లెక్కించే మీరు సర్ప సంతానం కాదా (మత్తయి 23:33)? నాసా (NASA) ప్రకారము పాటించే మీరు సర్ప సంతానం కాదా? 29.5 దినములు = ఒక చంద్ర మాసమని లెక్కిస్తే 49 సంవత్సరమునకు ఎన్ని దినములు? ఒక సూర్య సంవత్సరమునకు ఎన్ని దినములు? నాకు బయలుపర్చబడిన 49 సంవత్సరముల ప్రకారం మీరెందుకు పండుగలను పాటించారు (1 కొరింథీ. 11:16; 14:26-40; 2:7-15; పిలిప్పీ. 3:12-17)? దీనిని బట్టి సహోదరుని ద్వేషించే మీరు పాపులు కారా (యోహాను 13:34-35 = 1 యోహాను 2:7-11; 3:10-11, 14-19, 23; 4:12, 20-21; 5:1-5)? కనుక నేను 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ని ఋజువుచేసినను నమ్మని "యావె సమాజములు, జీవముగల ఎలోహిం సమాజాలు,

మెస్సియా సమాజాలు, ఎలోహిం సమాజములు, మొదలగు సమాజముల లోని వారంతా సర్ప సంతానమని తెలియజేయుచున్నాను (యోహాను 8:37-47; 10:5; 26-27; ప్రకటన 2:9; 3:9; 1 కొరింథీ. 2:7-14; 14:26-40 మొ.వి.). ఈనాడు ఇశ్రాయెల్ దేశాన్ని రబ్బీల ద్వారా ఆత్మీయముగా సాతాను పాలిస్తున్నాడు (మత్తయి 12:25-32). పురుషులు తల మీద టోపీ లేక కిప్ప ధరించాలని ఎక్కడ వ్రాయబడినది? నీలి సూత్రము బదులు తెలుపు, ఎరుపు, నీలం రంగుల ఫ్రింజ్ ధరించాలని ఎక్కడ వ్రాయబడినది? గ్రీకుల 19 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం "యావె" వారి నియామకకాలములను పాటించాలని ఎక్కడ వ్రాయబడినది? వారు అనగా దొంగ బోధకులు గ్రుడ్డివారని వ్రాయబడలేదా? నేడు మీరు గ్రుడ్డి బోధకులు కారా? ఆలోచించండి! ***కనుక 49 సంవత్సరముల ప్రకారం (లే.కా. 25:8-9) "యావె" వారి నియామకకాలములను పాటించని యూదులైనా, అన్యులైనా సర్పసంతానమని గ్రహించండి (రోమా 3:9; 2:1-29)!***

### (9). కొంతకాలమైన - సత్యములో లేని మీరు దుష్టుని పిల్లలు కారా???

"మీరు యోహాను నొద్దకు (కొందరిని) పంపితిరి; అతడు సత్యమునకు సాక్ష్యమిచ్చెను. నేను మనుష్యుల వలన సాక్ష్యమంగీకరించను గాని మీరు రక్షింపబడవలెనని ఈ మాటలు చెప్పుచున్నాను. అతడు మండుచు ప్రకాశించుచున్న దీపమైయుండెను, **మీరతని వెలుగులో ఉండి కొంతకాలము ఆనందించుటకు ఇష్టపడితిరి**". ........... ". యోహాను 5:33-35.

(1). "అందుచేత ఇదిగో నేను మీ యొద్దకు ప్రవక్తలను, జ్ఞానులను, శాస్త్రులును (మత్తయి 5:20) పంపుచున్నాను.......... మత్తయి 23:33-39." (2). "అయన ఎవరిని పంపెనో ఆయనను మీరు నమ్మలేదు **గనుక మీలో అయన వాక్యము నిలిచియుండలేదు** ..." యోహాను 5:38.

(3). ".......... లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించు చున్నారు..............అయితే మీకు జీవము కలుగునట్లు మీరు నాయొద్దకు రానొల్లరు ........అద్వితీయ దేవుని వలన వచ్చు మెప్పును కోరక ఒకనివలనఒకడు మెప్పుపొందుచున్న మీరు ఏలాగు నమ్మగలరు? ......... మోషే మీమీద నేరము మోపును ......". యోహాను 5:39-47.

(4). ".........దేవుడు సంఘములో కొందరిని మొదట అపొస్తలులనుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలనుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, ....... నియమించెను .......". 1 కొరింథీ. 12:1-31.

(5). "........ ప్రవక్తల ఆత్మలు ప్రవక్తల స్వాధీనములో యున్నవి........... ఎవడైనను తెలియని వాడైతే తెలియనివాడుగానే యుండనిమ్ము.........". 1 కొరింథీ. 14:26-40.

(6). "............ మా సువార్త మరుగు చేయబడిన యెడల **నశించుచున్న వారి విషయములోనే** మరుగుచేయబడి యున్నది." 2 కొరింథీ. 4;1-4.

(7). "............. వాటిని (**సాతాను పిల్లలను**) విత్తిన **శత్రువు అపవాది**..........". మత్తయి 13:24-25, 39.

(8). "............ మీరు **మీ తండ్రి యగు అపవాది సంబంధులు** .............. **గనుకనే మీరు వినరని చెప్పెను** .........". యోహాను 8:21-24, 31-47. మొదలగున్నవి.

**పైనున్న లేఖనాలప్రకారం,** ఏ నాడైనా ఏది సత్యం అని వెదికారా (మత్తయి 6:31-33; యిర్మీయా 6:21)? ఏ నాడైనా సత్యాన్ని పరిశోధించారా (అపో.కా. 17:10-12)? ఏ నాడైనా అన్ని సంఘ బోధలను పరిశీలించారా (1 థెస్సలో. 5:21)? కనీసం కొంతకాలమైన సత్యములో ఉన్నారా (**ఏర్పర్చబడినవారి వలె**)? అలాంటి గుణాలు లేనందుకే ఆనాటి యూదులను సర్ప సంతాన మన్నారు? "మీకు ఒక తీర్పు యూదులకు ఒక తీర్పు ఉండదు (అపో.కా. 10:34-36)". అందుకే ఏనాడో మిమ్మును దురాత్మ మీలాంటి వారిని ఆవరించింది (2 థెస్సలో. 2:9-13) - కనుక మీరు దుష్టుని పిల్లలే (మత్తయి 13:39), కాదా? అయితే చిలకరింపు బాప్తిస్మము నిజమా లేక ముంచుడు బాప్తిస్మము నిజమా? తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మము నిజమా లేక యేసు క్రీస్తు నామములో బాప్తిస్మము నిజమా? శుక్రవారం నాడు శిలువ వేయబడినది నిజమా? లేక బుధవారం నాడు శిలువ వేయబడినది నిజమా? ఆదివారము నాడు మెస్సియా వారు పునరుద్ధానుడైనది నిజమా లేక శనివారం నాడు పునరుద్ధానుడైనది నిజమా? ఆభరణాలు కొంచెము ధరించుట నిజమా? లేక అసలు ఆభరణాలు ధరించరాదు అనేది నిజమా? క్రొత్త సంవత్సరము జనవరి 1 నాడు నిజమా? లేక ఆబీబు 1 నాడు నిజమా? పండుగలను (1 కొరింథీ. 5:6-8) చేయుట నిజమా? లేక అసలు చేయరాదు అనేది నిజమా?

**లెంట్** ను, సంవత్సరములను, పండుగలను 19 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం లెక్కించాలా? లేక 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం లెక్కించాలా? ఏది నిజము? అన్యులు సున్నతి పొందుట నిజమా? లేక అన్యులు సున్నతి పొందరాదు అనేది నిజమా? దేవుడు అనుట నిజమా? ఎలోహిం అనుట నిజమా? ప్రభువు అనుట నిజమా? - అదోనై అనుట నిజమా? ఆమేన్ అనుట నిజమా? హల్లేలూయా అనుట నిజమా? పస్కా పండుగను ఆబీబు 14 నాడు చేయుట నిజమా? లేక పస్కా పండుగను ఆబీబు 15 నాడు చేయుట నిజమా? షవోత్ (పెంతేకొస్తు పండుగ) ను ఆబీబు 15 తర్వాతనుండి లెక్కించుట నిజమా లేక వారపు సబ్బాత్ తర్వాత నుండి లెక్కించుట నిజమా? క్రిస్టియన్ సర్టిఫికెట్ MRO నుండి పొందాలా?

అవసరంలేదా (మత్తయి 10:32-33)? కుల మత తోకలు (వర్మ, రాజు, శర్మ, శాస్త్రి, రెడ్డి, చౌదరి, నాయుడు, యాదవ్, మహమ్మద్, ఖాన్,సింగ్ మొ.వి), ఆయా దేవుళ్ళ, దేవతల తోకలు (పేర్లు) గజెట్ లో మార్చుకొనాలా? అవసరంలేదా (2 కొరింథీ. 5:17; 1 కొరింథీ. 10:14 మొ.వి)? అన్యుల ఆచారాలు పాటించాలా? పాటించరాదా? అని ఏ నాడైనా సత్యాన్ని పరిశోధించారా (అపో.కా. 17:10-12)? ఏ నాడైనా అన్ని సంఘ బోధలను పరిశీలించారా (1 థెస్సలో. 5:21)? కనీసం కొంతకాలమైన సత్యములో లేని - మిమ్మను దేవుని రాజ్యమునకు ఏర్పర్చుకొన్నారని అనుకొనుట మీ అజ్ఞానము కాదా? మిమ్మను మీరు మోసగించుకొనుట కాదా? ఆలోచించండి ".......... నీతిమంతుడే రక్షించబడుట దుర్లభమైతే భక్తిహీనుడును, పాపియు ఎక్కడ నిలుతురు?................" 1 పేతురు 4:16-19 చదవండి లూకా 13:23-23; 2 కొరింథీ. 4:1-4. కనుక కొంతకాలమైన - సత్యములో లేని మీరు దుష్టుని పిల్లలు కారా (యోహాను 6:37; 3:21)?

**(10). ఒక పురుషుని పట్టుకొనిన - ఏడుగురు స్త్రీలు:**

"ఆ దినమున ఏడుగురు స్త్రీలు ఒక్క పురుషుని పట్టుకొని - మేము మా అన్నమే తిందుము మా వస్త్రములే కట్టుకొందుము, నీ పేరు మాత్రము మాకు పెట్టి మా నింద తీసివేయమని చెప్పుదురు". యెషయా 4:1.

**ఏడుగురు స్త్రీలు** = 7 సంఘకాలములలోని 7 సాతాను సంఘాలు (ప్రకటన 2:9; 3:9 = మత్తయి 7:13-23; 13:24-25, 39; 12:24-28; 1 తిమోతి 4:1-2; 2 కొరింథీ. 11:4, 13-15; మార్కు 9:38-40; యూదా 4-19; 1 యోహాను 4:1-6).

**ఒక్క పురుషుడు** = "మెస్సియా వారు = యావె వారు" (ఎప్పటికి ఒక్కడే = ఎఫెసీ. 5:23-32).

ఏడుగురు స్త్రీలు 7 సంఘ కాలాల లోను వారు తినే వారి సొంత అన్నము అంటే సొంత బోధలు అవి (1). త్రిత్వము = యెహోవ వారు = తండ్రి; యేసు వారు = కుమారుడు; పరిశుద్ధాత్మ = వ్యక్తి. (2). విశ్రాంతి దినము, పండుగలు కొట్టివేయబడినవి, వాటిని పాటించరాదు (1 కొరింథీ. 5:6-8; రోమా 2:26-29; యిర్మియా 31:31-33 = ఎఫెసీ. 2;13-18; కొలొస్స. 2;13-16). (3). రక్షణ యూదులనుండి రాదు (యోహాను 4:20-24; గలతీ. 2:14). (4). ఏర్పరచబడిన యూదులకు అంటు కట్టబడరాదు (రోమా 11:13-23; జెకర్యా 8:23; మీకా 4:1-2). విశ్రాంతి దినమును పాటిస్తే చాలు పండుగలను పాటించరాదు (1 కొరింథీ. 5:6-8). (5). విశ్రాంతి దినమున వండుకొని తినవచ్చును. (6). శుక్రవారం = శిలువ వేయబడిన దినము (7). ఆదివారము = పునరుద్ధాన దినము (8). 1 జనవరి (జానస్ దేవుని జ్ఞాపకార్ధము) = క్రొత్త సంవత్సరము. (9) లెంట్ = 40 దినాల

ఉపవాస ప్రార్ధనలు= తమ్ముజ్ దేవత సంతాపదినములు (10). డిసెంబర్ నెలలో క్రీస్తు వారి జన్మదినం = శీతాకాలంలో భక్తి/దేవుని ముసుగులో మోసము. (11). ప్రభురాత్రి భోజనము - వారాని కొకసారి, నెల కొకసారి, 3 నెలల కొకసారి. (12). దేవుడు, ప్రభువు, ఆమేన్ అని పలకరాదు మొదలగున్నవి ఈ స్త్రీల ఆహారం (యెషయా 4:1 = మత్తయి 16:5-12 = రోమా 11:1-12).

## ఏడుగురు స్త్రీలు ధరించే సొంత వస్త్రాలు:

అవి. (1). ఆభరణాలు కొంచెము ధరించుట, ఖరీదైన వస్త్రాలు ధరించుట. (2). తాళి, త్రాళ్లు, చుట్లు, బొట్లు, గాజులు, పట్టీలు, పువ్వులు మొదలగున్నవి ధరించుట. (3). పురుషులు తలమీద కిప్ప ధరించుట. (4). ఆబీబు 15వ దినమున = పస్కా పండుగ. (5). పండుగలను 49 సంవత్సరముల ప్రకారం లెక్కించకుండా గ్రీకుల 19 సంవత్సరముల ప్రకారం లెక్కించుట, తప్పుడు తారీఖులలో నెల ప్రారంభదినాలను, పండుగలను పాటించుట (సం.కా. 9:13; ని.కా. 13:10). (6). సకల అన్యుల ఆచారాలు పాటించుట మొదలగున్నవి. (7). బోధకులు, బ్రోకర్లు సభలు అంటూ సోదె సొమ్ముకై దోపిడీ (సంఖ్యాకాండము 22:7; మీకా 3:11) - వేలు, లక్షలు పేరుగాంచిన బోధకులు దోచుకొనుట, ఆపై ప్రజలకు అనుకూలంగా బోధించుట (యెషయా 2:6; 2 తిమోతి 4:1-4). (8). అన్యులు సున్నతి పొందాలి, ఇలా లెక్కిస్తే లెక్క లేనన్ని. దేవుని గ్రంథంలో లేని బోధలే, అపొస్తలులు పాటించని ఆచారాలే - ఈ ఏడుగురి స్త్రీల వస్త్రాలు (మత్తయి 22:12; లూకా 15:22).

**గమనిక:** (1). యెషయా 4:1-2లోని స్త్రీలైతే మీరు నిశ్చయముగా సర్ప సంతానమే (మత్తయి 13:24-25, 39). (2). పులియని రొట్టెల పండుగలో 7 దినములు = 7 సంఘ కాలాలు (ని.కా. 12:15-20). “యావె” ఆత్మ లేకుంటే సత్యాన్ని (కొంతకాలం - యోహాను 5:35) సర్వ సత్యాన్ని (సంపూర్ణత - యోహాను 16:13) గ్రహించలేరు - రోమా 8:9-14. (3). “యావె” ఆత్మ లేకుంటే సత్యాన్ని, సర్వ సత్యాన్ని గ్రహించలేరు - రోమా 8:9-14. ఇది అర్ధం కాక పోతే నీ బ్రతుకు వ్యర్థం!

## (11). త్రిత్వము = తండ్రి అను వ్యక్తి, కుమారుడు అను వ్యక్తి, పరిశుద్ధాత్మ అను శక్తి/వ్యక్తి:

అనేకులైన క్రైస్తవులు దేవుడు ముగ్గురుగా ఉన్నాడని, ఇద్దరుగా ఉన్నాడని నమ్ముచున్నారు. లేఖనాల ప్రకారం దేవుడు ఒక్కడే (ని.కా. 20:1-3; యెషయా 43:9-13; 44:8; 45:18; యిర్మియా 32:26-27; జెకర్యా 14:9, 16; ప్రకటన 1:18; 21:5, 22). ఇది కఠినమైన అంశము.

(1). "........నీ దేవుడనైన "యావె" ను నేనే ......వేరొక దేవుడు నీకు ఉండకూడదు" ని.కా. 20:1-3.

(2). "......... నాకు ముందుగా ఏ దేవుడును లేదు నా తర్వాత నుండడు ...." యెషయా 43:9-13.

(3). ".......... కుమారు డెవడో, తండ్రి తప్ప మరెవడును ఎరుగడు; తండ్రి ఎవడో, కుమారుడును కుమారుడెవనికి ఆయనను (యావె వారిని) బయలుపరచ నుద్దేశించునో వాడును (ఎఫెసీ. 1:1-12) తప్ప, మరెవడును ఎరుగడని చెప్పెను". లూకా 10:21-22 = 2 పేతురు 3:15-17.

పైవాటినిబట్టి సృష్టికర్త ఒక్కడే అయినను ఆ సృష్టికర్తను - "యాషువ అని లేక యావె అని" నిర్ధారించుట లేక తెలుసుకొనుట అంత తేలికైన పనికాదని తెలియుచున్నది. దీనినిబట్టి "తండ్రిని గూర్చి, కుమారుని గూర్చి" ఎదో మర్మము ఉన్నట్లు, ఆ "మర్మము తనకిష్టమైన వారికి తెలియజేయబడునని స్పష్టముగా ఋజువైనది". మేము "యావె వారు = యాషువ వారని" నిర్ధారించుకొన్నాము (ని.కా. 20:1-3; యెషయా 44:8; 42:8; 43:10). "యావె వారు = యాషువ" అని నమ్మని వారి పాపములు క్షమించబడలేదని యోహాను 8:24 లో వ్రాయబడినది. గమనిక: (1). కుమారునిగా జన్మించారు గనుక "తండ్రి" అని ప్రార్థించారు (లూకా 23:34; యోహాను 17:1-5; 1 తిమోతి 3:16). **లూకా 10:21-22 ప్రకారం**,"మెస్సియా" వారిని త్రిత్వములో రెండవ వ్యక్తి అని నిర్ధారించరాదు అయితే "మెస్సియా" వారిని "తండ్రి" అని మెస్సియా వారు గ్రహింపజేస్తే నమ్మాలి (లూకా 23:45). తేడా ఏమిటో అర్థమైనదా? (2). తండ్రి నా కంటే గొప్పవాడు ........ (యోహాను 14:28). తండ్రి లేక దేవుడు అంటే "ఆత్మ" అని అర్థము చదవండి యోహాను 4:24.

దీనినిబట్టి **"శరీరము = మెస్సియా"** అని అర్థము. యోహాను 6:63ని 1 తిమోతి 3:16తో పోల్చండి.

**కావున యావె = ఆత్మ = తండ్రి = శరీరము = కుమారుడు = యాషువ మెస్సియా.**

(3). పరిశుద్ధాత్మను "అయన" అని పోల్చుట అభ్యంతర బండ (యిర్మీయా 6:21; యోహాను 16:8, 13). త్రిత్వము అను మాట అన్యజనులకు చెందినది. "త్రిత్వము" అనుమాట "యావె గ్రంథం - యెషయా 34:16" లో వ్రాయబడ లేదు. కాబట్టి త్రిత్వము ను నమ్మే వారి పాపములు క్షమించబడలేదు-యోహాను 8:24. దేవుని జ్ఞానము మర్మముగా వ్రాయబడినదని గ్రహించనివారికి **సత్యము** అర్థము కాదు. **సర్వ సత్యం** అసలే అర్థం కాదు. వదువుకే మర్మములు తెలియజేయబడును (సంఖ్యాకాండము 23:23). **గమనిక:** మీరు యాకోబు అంటు కట్టబడినప్పుడే (రోమా 11:13-23) యాకోబు ఇంటివారు లేక వంశస్తులు ఆగుతారు. "యాకోబు = మోసగాడు" అనేవారి పాపములు క్షమించబడవు. యాకోబు అంటే యుక్తిగల వాడని అర్థం. ఇది అర్థం కాక పోతే నీ బ్రతుకు వ్యర్థం (1 తిమోతి 6:3-10)!

**(12). చారిత్రక సంఘటనలు:** www.yhwhcalendar49.com లో Jewish History లోను చూడండి.

(1). సూర్య, చంద్రుల పుట్టుక: www.yhwhcalendar49.com లో Yahweh's Clock లో 1వ పేజీ.

(2). మొదటి సారి క్రొత్త సంవత్సరమును చేయుట: Yahweh's Clock లో 498వ పేజీ.

(3). సంవత్సరములను కానాను నుండి లెక్కించుట: Yahweh's Clock లో 506వ పేజీ.

(4). King సొలొమోన్ వారు మందిరమును కట్టుట Yahweh's Clock లో 588వ పేజీ.

(4). 10వ నెల 10వ దినము Yahweh's Clock లో 680వ పేజీ.

(5). 4వ నెల 9వ దినము Yahweh's Clock లో 680వ పేజీ (6). 5వ నెల 7వ దినము Yahweh's Clock లో 680వ పేజీ. (7). మొదటి పూరీము చేయుట Yahweh's Clock లో 702వ పేజీ.

(8).మెస్సియా వారి జననము Yahweh's Clock లో 794వ పేజీ. (9). హిత వత్సరములో మెస్సియా బోధించుట Yahweh's Clock లో 800వ పేజీ. (10). మెస్సియా వారి మరణము Yahweh's Clock లో 800వ పేజీ. (11). ఇశ్రాయేల్ స్వాతంత్ర్యదినము Yahweh's Clock లో 1159వ పేజీ. (12). దశమ భాగము ఇచ్చే సంవత్సరము Yahweh's Clock లో 1174వ పేజీ. (13). భూ విశ్రాంతి సంవత్సరము Yahweh's Clock లో 1175వ పేజీ. (14). జూబిలీ సంవత్సరము Yahweh's Clock లో 1176వ పేజీ.

**గమనిక:** ఇప్పటి వరకు బోధకులు చరిత్రను రోమన్ సంవత్సరముల ప్రకారం చెప్పుచున్నారు, అది తప్పు ఏలయనగా దేవుని గ్రంధంలో వ్రాయబడిన చరిత్ర 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం వ్రాయబడినది (లేి.కా. 25:8-9). కనుక www.yhwhcalendar49.com లో Yahweh's Clock and Jewish History లో ఉన్న ప్రకారం ఇక అందరూ తెలుసుకోనాలి. యెహోవ, యేసు, క్రీస్తు, ఇంద్ర ధనుస్సు, కృష్ణ పక్షములు = తప్పుడు తర్జుమాలు -1 కొరింథీ. 14:20; ఎఫెసీ. 4:11-24; రోమా 10:1-3 = యెహే. 12:24; 13:17-23; మీకా 3:6). సృష్టికర్త "యావె" వారు అనేకమంది ప్రవక్తలను, శాస్త్రులును, జ్ఞానులను, అపొస్తలులును పంపారు. చివరికి తానే మనిషిగా మెస్సియా గా వచ్చి బోధించారు. కొద్దీ మంది ఇశ్రాయేలీయులు నమ్మారు (రోమా 11:1-12). మిగిలిన ఇశ్రాయేలీయులు నష్టపోయారు. ఇప్పుడు అన్యులు కూడా ఇశ్రాయేలీయుల కంటే ఎక్కువగా తిరుగుబాటు చేస్తున్నారు. అందుకే దురాత్మతో నింపబడ్డారు (2 థెస్సలో. 2:9-12). సంఘము అంటే యూదులు మరియు అన్యులు అని గ్రహించాలి.

**(13). రెండు కెరూబులు ఏమిటి?**

**మొదటి కెరూబు:**

మొదటి కెరూబు మోషే వారికి సాదృశ్యము (లూకా 16:29-31 = జెకర్యా 4:1-14 = ప్రకటన 11:1-12; అపో.కా. 26:23; ఎఫెసీ. 2:20-22). కావున ధర్మశాస్త్రము ప్రకారం (బలులు మొదలగునవి తప్ప) విశ్రాంతిదినము, పండుగలు, మొదలగునవి పాటించాలి (రోమా 3:31; 2:24-29; 11;13-23; 1 కొరింథీ. 5:6-8; 16:7-9; అపో.కా. 18:20-21; 1 తిమోతి 1:3-11; గలతీ.2:14; 5:3; 6:15-16).

**రెండవ కెరూబు:**

రెండవ కెరూబు ఏలీయా వారికి సాదృశ్యము (1 రాజులు 18:30-39; లూకా 16:29-31 = జెకర్యా 4:1-14 = ప్రకటన 11:1-12; అపో.కా. 26:23; ఎఫెసీ. 2:20-22) అనగా ధర్మశాస్త్రమును తిరిగి ఈ దినములందు పునరుద్ధరించుట. అదే ఇప్పుడు జరుగుచున్నది. కావున ధర్మశాస్త్రము ప్రకారం నడువరాదని అనుకొనేవారు - సాతాను పిల్లలు (మత్తయి 13:24-25, 39). ఏర్పర్చబడినవారు అపో.కా. 26:23 ప్రకారం ఏర్పరచబడిన యూదులవలె నడుస్తారు (గలతీ. 2:14; జెకర్యా 8:23; మీకా 4:1-2). గమనిక: యెషయా 4:1 ప్రకారం 7 సంఘకాలలోను (AD/CE 36 నుండి 2136 వరకు) 7 రకాలైన స్త్రీలు అనగా సాతాను సంఘాలు (ప్రకటన 2:9; 3:9 = లూకా 14:20) బోధిస్తాయి కనుక మీరు సాతాను సంఘాలకు చెందినవారైతే అపొస్తలుల బోధను నమ్మరు అంతే అది (మత్తయి 13:39; 1కొరింథీ. 11:19-34). సాతానుకు సేవ ఉంది, రాజ్యము ఉంది చదవండి మార్కు 9:38-40; మత్తయి 12:27; 2 కొరింథీ. 11:4, 13-15; 1 తిమోతి 4:1-2; 2 తిమోతి 4:1-4 మొ.వి. **గమనిక :** ఆనాడు యూదులు అపొస్తలుల బోధను అంగీకరించలేదు (అపో.కా. 13:40-48), ఈనాడు మీరు అంతే (మత్తయి 23:33; 2 థెస్సలో.2:9-12; యోహాను 12:42-43). మీకు ఎన్ని ఋజువులు ఇచ్చినను మీకు అర్థము కావు ఏలయనగా మీలో దేవుని ఆత్మ లేదు (రోమా 8:9-14).

**(14). ప్రభురాత్రి భోజనము:** "పస్కా" పండుగలో రాత్రి యందు తినే భోజనమును "ప్రభు రాత్రి భోజనము" అంటారు (1 కొరింథీ. 11:20-34; మార్కు 14;1-49; యోహాను 18:39; 19:31-42). ఇది అభ్యంతర బండ (2 పేతురు 3:15-17 = 1 పేతురు 2:8; యిర్మియా 6:21).

పస్కా పండుగను చేయాలని 1 కొరింథీ. 5:6-8 లో స్పష్టముగా వ్రాయబడినది, కానీ మీకు అర్థము కాలేదు (లూకా 19:41-43) ఏలయనగా 2 థెస్సలో. 2:9-12 ప్రకారం మిమ్ములను దురాత్మలు

అవరించాయి (1 తిమోతి 4:1-2 = మత్తయి 13:24-39; 12:43-45; 2 కొరింథీ. 4:1-4). పస్కా పండుగ సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే వస్తుంది. ఆ తారీఖును 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం లెక్కించాలి (లే.కా. 25:8-9). AD/CE 2026లో 1 ఏప్రిల్ రాత్రి యందు పస్కాను పాటించాలి. తప్పుడు తారీఖులందు పాటించేవారంతా సాతాను పిల్లలేనని గ్రహించండి (మత్తయి 22:14 = 13:39; 1 కొరింథీ. 11:19; సం.కా. 9:13; ని.కా. 13:1-10). పస్కా పండుగ తర్వాత వచ్చే పండుగను పులియని రొట్టెల పండుగ అంటారు. దానిని 7 దినములు చేయాలి. అదే 1 కొరింథీ. 5:6-8లో వ్రాయబడినది. 7 దినములు = 7 సంఘ కాలములు (ని.కా. 12:15-20; లే.కా. 23:4-8). ఇప్పుడు 5వ సంఘకాలము జరుగుచున్నది, "5వ సంఘము పేరు సార్డిస్ అంటే బయటకు వస్తుంది, బహుశా 1965 నుండి 2088 వరకు ఉంటుంది. మీరు ఏర్పరచబడిన వారైతే సాతాను సంఘాలను విడచి బయటకు రండి (రోమా 16:17-18; ప్రకటన 18:4). రాత్రియందు చేయవలచిన పండుగను పగటియందు చేయుట శాపము కాదా (యెషయా 5:20; 8:11-20)?

**(15). దేవుని రాజ్యాన్ని, నీతిని మొదట వెదకుడి (మత్తయి 6:32-33):**

(1). "కాబట్టి మీరు అయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకు అనుగ్రహించబడును" మత్తయి 6:33.

(2). "............. పౌలును సీలయును చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతి దినమును లేఖనాలను పరిశీలించువచ్చిరి ........." అపో.కా. 17:10-12.

(3). "సమస్తమును పరీక్షించి మీలైనదానిని చేపట్టుడి" 1 థెస్సలొనీయులకు 5:21.

(4). "దేవుని ఆత్మ మీలో నివసించుచున్న యెడల మీరు ఆత్మ స్వభావము గలవారే ....... క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడు ఆయన వాడు కాదు ............: రోమా 8:9-14.

(5). "ఆత్మ సంబంధియైనవాడు అన్నిటిని వివేచించును..............." 1 కొరింథీ. 2:7-15.

(6). "....................మనము ఆత్మను అనుసరించి జీవించు వారమైతిమా ఆత్మను అనుచరించి

క్రమముగా నడచుకొందము". గలతీ. 5:16-26. (7). ".......ఆత్మను దేవుడు మన హృదయములోనికి పంపెను". గలతీ. 4:6. (8). ".......... ఆత్మ వచ్చి మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును......". యోహాను 16:7-14. (9). "........ ఇందువలన దేవుడు నిజముగా మీలో ఉన్నాడని ప్రచురముచేయుచు అతడు సాగిలపడి దేవునికి నమస్కారము చేయును..........మరియొకడు తనకు బయలుపరచబడినది ప్రకటన చేయవలెనని యున్నాడు .................." 1 కొరింథీయులకు

14:24-26. (10). "...............మీరు సంపూర్ణ జ్ఞానమును, ఆత్మ సంభందమైన జ్ఞానము గలవారును, అయన చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై, ప్రతీ సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు, అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టునట్లు, ఆయనకు తగినట్లు నడచుకొనవలెననియు ......... రాజ్య నివాసులుగా చేసెను ..............." కొలొస్సయులకు 1:1-23. (11). ".......... ఏ యోగ్యతయైనను, మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో వాటిమీద ధ్యానముంచుడి ........." పిలిప్పీయులకు 4:8-9. (12). "........... దేవుని పోలి నడుచుకొనుడి ....... గనుక ప్రభు కేది ప్రీతికరమైనదో దానిని పరీక్షించుచు, వెలుగు సంబంధులవలె నడుచుకొనుడి .......... అజ్ఞానులవలె కాక జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి". ఎఫెసీ. 5:1-16. (13). "కాగా ఎవడైనను క్రీస్తు నందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను......." 2 కొరింథీ. 5:17. ఇవి కొన్ని మాత్రమే. ఈ గుణాలు నేటి క్రైస్తవులకున్నాయా? లేవు. అందుకే కొంతకాలం కూడా మీరు సత్యములో నడచుటలేదు (యోహాను 5:35), ఇంకా సర్వ సత్యంలో ఎలా నడుస్తారు (అపో.కా. 18:24-28 = యోహాను 16:13-14; 4:35-38; 1 కొరింథీ. 3:1-9)? నిజం చెప్పండి - మీరు దేవుని రాజ్యాన్ని, నీతిని వెదకు చున్నారా? మీలో దేవుని ఆత్మ ఉందా (1 కొరింథీ. 12:1-31)? మీరు సత్యం కోసము అసత్యము (ప్రకటన 2:9; 3:9; 1 థెస్సలొ. 5:21) నుండి విడిపోవుచున్నారా (రోమా 16:17-18)? దీనినిబట్టి మీరు సాతాను సేవలో ఉండుటకు పిలువబడినారని, అందుకై రక్షణ పొందారని ఋజువగుటలేదా (మత్తయి 22:14)? ఒప్పుకోండి - నిజాన్ని. సృష్టికర్త "యావె" వారు జగత్తు పునాదికి ముందు యోగ్యులను ఏర్పర్చుకొన్నట్లు (ఎఫెసీ. 1:1-14) సాతాను కుడా మిమ్మును ఏర్పచుకొన్నాడు (మత్తయి 12:27; 2 కొరింథీ. 11:4, 13-15; 1 తిమోతి 4:1-2).

**(16). వాటిని (గురుగులు) విత్తిన శత్రువు అపవాదిని:**

(1). "................ అతని శత్రువు వచ్చి గోధుమల మధ్య గురుగులు విత్తి పోయెను .................... గురుగులు దుష్టుని సంబంధులు; వాటిని విత్తిన శత్రువు అపవాది .................." మత్తయి 13:24-43.

(2). "యోహాను - బోధకుడా, ఒకడు నీ పేరిట దయ్యములను వెళ్లగొట్టుట చూసితిమి వాడు మనలను వెంబడించువాడు కాదు గనుక వానిని ఆటంకపరచితిమని చెప్పెను." మార్కు 9:38.
(3). "అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధలక్ష్యముంచి విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు ..................................". 1 తిమోతి 4:1-5.

(4). ".......... ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగు చేసుకొని, సత్యమునకు చెవి నియ్యక కల్పనా కధల వైపునకు తిరుగు కాలము వచ్చును". 2 తిమోతి 4:1-4.

(5). "ఏలయనగా వచ్చినవాడెవడైనను మేము ప్రకటింపని మరియొక యేసుని (అనగా ఆదివారం నాడు లేచిన యేసును) ప్రకటించినను, లేక మీరు పొందని మరి యొక ఆత్మను మీరు పొందినను (అనగా ఆదివారం నాడు లేచిన యేసును నమ్మునట్లు, జనవరి 1 - క్రొత్త సంవత్సరమని నమ్మునట్లు, లెంట్ - మెస్సియా వారి ఉపవాసమని నమ్మునట్లు, డిసెంబర్ నెలలో - మెస్సియా జన్మించారని నమ్మునట్లు, యేసు వారు త్రిత్వములో రెండవ వ్యక్తి అనే నమ్మునట్లు, మొదలగు తప్పుడు బోధలను నమ్మునట్లు చేసే ఆత్మ అనగా సాతాను ఆత్మ ను పొందినను - 2 థెస్సలో. 2:9-12) .........దొంగ అపొస్తలులును, మోసగాండ్రగు పనివారునై యున్నారు ........ సాతాను పరిచారకులును నీతి పరిచారకులు వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు ........." 2 కొరింథీ. 11:4, 13-15; మత్తయి 12:7.

(6). "...................... ఏలయనగా కొందరు రహస్యముగా జొరబడియున్నారు .............వీరైతే తాము గ్రహింపని విషయములను గూర్చి దూషించువారై, వివేక శూన్యములగు మృగములవలె ......... వీరు నిర్భయముగా మీతో సుభోజనము చేయుచు................... మార్గము తప్పి తిరుగు చుక్కలగాను ఉన్నారు ...................ఆత్మ లేనివారునైయుండి భేదములు కలుగజేయుచున్నారు". యూదా 4-19.

(7). "........... కానీ వారు లోపల క్రూరమైన తోడేళ్ళు ................" మత్తయి 7:15-23; అపో.కా. 20:27-29.

(8). "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు, ప్రతీ ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు (బోధకుల లోని ఆత్మలు - తిమోతి 4:1-2) దేవుని సంభంద మైనవో కావో పరీక్షించుడి........" 1 యోహాను 4:1-6.

పైనున్న లేఖనాలను బట్టి ఈ కడవరి దినములలో అనేకులలైన అబద్ధ బోధకులు, అబద్ధ ప్రవక్తలు సువార్త పనిలో చాలా బిజి గా ఉన్నారు. కానీ వీరు బోధించే బోధ మాత్రము "అపొస్తలుల బోధ కాదు". వీరంతా ప్రజలకు నచ్చినట్లు బోధించి సంఘాలను ప్రతిచోటా కట్టుచున్నారు (మత్తయి 7:13-23 = 2 తిమోతి 4:1-4). వీరి బోధలను బట్టే వీరు దుష్టుని పని వారని నిర్ధారించాలి (మత్తయి 7:20; పిలిప్పీ. 3:1-3).

**సర్పం విత్తిన విత్తనం** - మీలో ఉంటె అది ఫలించక తప్పదు (మత్తయి 13:24-25, 39). ఎన్ని ఋజువులిచ్చినా సర్ప సంతానము - సత్యాన్ని అంగీకరించరు.

**ఉదాహరణకు:** (1). సాతాను పంపిన సేవకులు లేక పనివారు యేసు వారు త్రిత్వములో రెండవ వ్యక్తి అని బోధిస్తారు. (2). పస్కాను - ప్రభురాత్రి భోజనము అంటారు (1 కొరింథీ. 5:6-8). పస్కాను ప్రతి నెలకొకసారి, ప్రతి సండే కొకసారి, ప్రతి 3 నెలలకొకసారి పాటించాలని బోధిస్తారు. ఆయా ప్రపంచ సెవెంత్ డే సంఘాలు - ఒక విశ్రాంతిదినము పాటిస్తే చాలంటారు. (3). విశ్రాంతి దినమును, నెల ప్రారంభ దినమును, పండుగలను ఖచ్చితమైన తారీఖులలో పాటించరు (1 కొరింథీ. 5:6-8). "యావె గ్రంధములో" లేని జనవరి - 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్ మొదలగువాటిని పాటిస్తున్నారు. వీటితోపాటు అన్యులు పాటించే పుట్టిన రోజు, బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి, శ్రీమంతం, పట్టీలు, తాళి, చుట్లు, బొట్లు మొదలగువాటిని పాటిస్తున్నారు మొ.వి. గనుక అపొస్తలుల బోధను బోధించని వారిని అపవాది సేవకులని గుర్తించాలి. సకల అబద్ధ బోధలను పాటించేవారిని అపవాది పిల్లలని గ్రహించాలి (మత్తయి 23:33; 13:39). దేవుడనరాదని, ప్రభువనరాదని, ఆమేన్ అనరాదని నడచేవారంతా - సాతాను పిల్లలే (మత్తయి 13:24-25, 39). తప్పుడు తారీఖులలో **"యావె"** వారి నియామక కాలములను పాటించేవారంతా - సాతాను పిల్లలే (మత్తయి 13:24-25, 39).

**(17). 5 తలాంతులు, 2 తలాంతులు, 1 తలాంతు అంటే ఏమిటి?**

"............ అతడు ఒకనికి అయిదు తలాంతులను ఒకనికి రెండు, ఒకనికి ఒకటియు ఎవరి సామర్ధ్యము చొప్పున వానికిచ్చి, వెంటనే దేశాంతరం పోయెను..........." మత్తయి 25:14-30.

**5 తలాంతులు "ధర్మశాస్త్రమును"** చూచించు చున్నది. కనుక "ధర్మశాస్త్రము" ప్రకారం నడచినవారంతా నిత్యరాజ్యమును పొందుతారు (యెహెజ్కేలు 20:11 = లూకా 16:29-31).

**2 తలాంతులు "ప్రవక్తల బోధలను, అపొస్తలుల బోధలను"** చూచించు చున్నది. మోషే వారి బోధ ప్రకారం(ధర్మశాస్త్రము), అపొస్తలుల బోధలప్రకారం" నడచినవారంతా రాజ్యమును పొందుతారు (అపో.కా. 26:23; ఎఫెసీ. 2:20-22 = 1 థెస్సలొ. 2:13-14).

**ఒక తలాంతు** కేవలము **"క్రొత్త నిబంధనను"** చూచించు చున్నది.

కనుక కేవలము "క్రొత్త నిబంధన" ప్రకారం నడచువారంతా నశించిపోతారు (మత్తయి 25:24-30 X 5:20; రోమా 3:31; 2:24-29). ఆలోచించండి - ఆఖరి తరుణం! ఉపమానములు ఊరకే చెప్పబడిన పిట్ట కధలు కావు, వాటి వెనుక ఎంతో మర్మము దాగియున్నది (మత్తయి 13:10-17, 36; యోహాను 10:6). ఉపమానముల అర్ధము అపొస్తలులకు తెలియజేయబడినది (లూకా 24:42-46; 1 కొరింథీ. 4:1-4). నశించుపోవువారికి మర్మములు తెలియజేయబడవు (2 కొరింథీ. 4:1-4; ప్రకటన 2:17).

**(18). 5 రొట్టెలు, 2 చేపలు మరియు 7 రొట్టెలు, కొన్ని చిన్న చేపలు - వీటి మర్మమేమిటి ?**

**(A).** "........................ వారు ఇక్కడ మన యొద్ద **5 రొట్టెలును 2 చేపలును** తప్ప మరేమియులేదని ఆయనతో చెప్పిరి..........వారందరు తిని తృప్తిపొందిన తర్వాత మిగిలిన ముక్కలు **12 గంపలు** నిండ ఎత్తిరి". మత్తయి 14:13-21.

**5 రొట్టెలు** "ధర్మశాస్త్రమును" చూచించుచున్నది. "అపొస్తలుల బోధలో 5 రొట్టెల బోధను అనగా "ధర్మశాస్త్రమును" బోధించారు (అపో.కా. 26:23 = ఎఫెసీ. 2:20-22).

**2 చేపలు** "2 నిభందనల లోని మార్పు పొందిన ఆజ్ఞలను చూచించుచున్నవి".

**12 గంపలు** "అపోస్తులులను అనగా అపొస్తలుల బోధను" చూచించుచున్నది. ఈ సాదృశ్యము ప్రపంచమంతటికి అపొస్తలులు బోధించిన బోధను చూచించున్నది (మత్తయి 28:18-20). సన్నిధి రొట్టెల బల్ల మీదుండే 12 రొట్టెలు = 12 మంది అపొస్తలుల బోధ అని గ్రహించాలి. రెండు వరుసలు = 2 రాజ్యాలకు లేక రెండు కుటుంబాలకు సాదృశ్యము (యెహెజ్కేలు 37:15-16). బల్ల అనేది సహవాసమునకు సాదృశ్యముగా ఉన్నది.

**గమనిక:** ఏ వాక్యము ఎలా మారిందో తెలుసుకొనుట - చేపలకు చేపలకు సాదృశ్యము. ముఖ్యముగా పాత నిబంధన వాక్యమనే నీళ్లలోని చేపలను పట్టుకొనుట ఎంతో కష్టం. క్రొత్తనిభందన నీళ్లలోని చేపలను తేలికగా పట్టవచ్చును, ముందు చేపలను (అభ్యంతరముగా ఉన్న వాక్యాలను పట్టుకొనాలి. ఎక్కువ సమయం తీసుకొని పట్టుకొని, ఉప్పు, కారం మొదలగున్నవి పట్టించినట్లు ఎవరైతే "ఆత్మీయ ఆహారం కొరకు" దేవుని వాక్యాన్ని ఆయా దేవుని సేవకులనుండి నేర్చుకొంటారో, ఆకలి, దప్పిక తో ఎదురుచూస్తారో వారు మాత్రమే (మత్తయి 5:6 = 1 థెస్సలో. 5:21) దేవుని ఆత్మతో (అపో.కా. 2:38; లూకా 10:13; రోమా 8:9-14) ఆత్మీయ రొట్టె అనే ఆహారం, ఆత్మీయ చేపలనే ఆహారం పొందుతారు లేకుంటే ఆత్మీయముగా చనిపోతారు (లూకా 19:27; 10:30-37; 13:5; 15:17).

**(B).** "........ జనులు నేటికీ 3 దినముల నుండి నా యొద్దనున్నారు................. అయన మీయొద్ద ఎన్ని రొట్టెలున్నవని వారినడుగగా వారు – **ఏడనిరి (7 రొట్టెలు)..........కొన్ని చిన్న చేపలు** కూడా వారియొద్ద నుండగా అయన ఆశీర్వదించి వాటినికూడా వడ్డించుడని చెప్పెను..... వారు భోజనము చేసి తృప్తిపొందిన మీదట, ముక్కలు **7 గంపల** నిండా ఎత్తిరి". (మార్కు 8:1-10).

**7 రొట్టెలు** "7 సంఘకాలాలలోని ధర్మశాస్త్రమును, అపొస్తలుల బోధను" చూచించుచున్నది (అపో.కా. 26:23 = ఎఫెసీ. 2:20-22).

**కొన్ని చిన్న చేపలు** "2 నిభందనల లోని మార్పు పొందిన ఆయా ఆజ్ఞలను చూచించుచున్నవి".

**7 గంపలు** "7 సంఘ కాలాలలోని బోధలు అనగా అపొస్తలుల బోధను, బయలుపర్చబడబోవు బోధలను చూచించుచున్నవి". ప్రకటన 2:17; 3:1-3 మొ.వి.

**చేపలకు ఉదాహరణ:** (1) పాత నిబంధన లోని "***సున్నతి అనే చేప***" - అబ్రాహాము సంతతికి మాత్రమే (అపో.కా. 16:1-3; గలతీ. 5:3). అన్యులకు సున్నతి రద్దు చేయబడినది (అపో.కా. 11:1-18; 15:1-24; గలతీ. 5:1-12; 6:12-16; 1 కొరింథీ. 7:19; ఫిలిప్పి. 3:1-3; రోమా 2:26-29).

(2). అనుదిన ***బలులు, పానార్పణలు అనే చేప*** "మెస్సియా వారి బలియాగమును" గా మారినది లేక ఎదిగినది (హెబ్రీ. 7:27-28; 9:23-28; 10:10-21).

(3). ***పస్కా గొఱ్ఱెపిల్ల అనే చేప*** "మెస్సియా" గా మారినది (యోహాను 6:52-65).

(4). ***ఆభరణాలు అనే చేప*** - యూదులకు, అన్యులకు పూర్తిగా నిషేధింపబడినవి (రోమా 3:1-2; 9:1-7; 1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6). కొన్ని చిన్న చేపలు ప్రతి సంఘ కాలంలోనూ బయలు పరచబడిన మర్మములకు, బయలుపర్చబడబోవు మర్మములకు  చూచన (ప్రకటన 2:7, 11, 17, 29, 3:6, 13, 22; ద్వి.కా. 29:29; పిలిప్పీయులకు 3:12-17).

### (19). మీకు నూతన సృష్టి ఏది (2 కొరింథీ. 5:17)?

(1). "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" 2 కొరింథీ. 5:17. (2). "అందుకు యేషువ అతనితో - ఒకడు క్రొత్తగా జన్మించితేనే కానీ అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను ................." యోహాను 3:1-15; రోమా 6:1-23.

(3). ".......................................క్రొత్త సృష్టి పొందుటయే...............ఈ పద్ధతి చొప్పున నడుచుకొను వారందరికీ, అనగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక" గలతీ. 6:12-16. గమనిక: చదవండి అపో.కా. 13:40-48; 2 థెస్సలో. 2:9-13.

మీకు నూతన సృష్టి ఉంటే క్రిస్టియన్ సర్టిఫికెట్ MRO నుండి ఎందుకు తెచ్చుకొనుట లేదు (మత్తయి 10:32-33)? మీకు నూతన సృష్టి ఉంటే పాతవైన మీ కులము పేర్లు మీరు గెజెట్ లో ఎందుకు మార్చుకొనుటలేదు (ద్వి.కా. 7:24-26; 12:1-5)? కులాల పేర్లు, మతాల పేర్లు కలిగియుండుట చీకటి కాదా (ఎఫెసీ. 2:1-5; 4:26-22; 5:1-11; గలతీ. 5:16-25; కొలొస్స. 3:1-15; మార్కు 7:1-23). మీకు నూతన సృష్టి ఉంటే పాతవైన మీ దేవుళ్ళ, మీ దేవతల పేర్లు గెజెట్ లో ఎందుకు మార్చుకొనుటలేదు (1 థెస్సలో. 1:2-10; 2:14; ద్వి.కా. 7:24-26; 12:1-5; 1 కొరింథీ. 10:14)? విగ్రహాల పేర్లు కలిగియుండుట విగ్రహారాధన కాదా (1 కొరింథీ. 6:9-11 = యెహేజ్కేలు 43:9)? సినిమాలకు, సీరియల్ లకు బానిసలైన మీకు నూతన సృష్టి ఏది? కుల, మత ఆచారాలు పాటించే మిమ్మును దేవుని రాజ్య వారసులుగా జగత్తు పునాదికి ముందు (ఎఫెసీ. 1:1-14) సృష్టికర్త వారు ఎన్నుకొన్నారనుకొనుట మోసగించుకొనుట కాదా (1 కొరింథీ. 3:18)?

కుల సంఘాలకు పన్ను కట్టే మీరు ఇశ్రాయేలీయులా (గలతీ. 6:16-16; రోమా 2:26-29)? కనుక క్రొత్త సృష్టి లేని వారంతా దుష్టుని సంతానము కాక మరేమిటి (యాకోబు 3:14-17; మత్తయి 13:39; 23:33; 12:32-37). మీరు ఆత్మీయ గ్రుడ్డివారు కాదా (2 పేతురు 1:1-11, 19-21)?

### (20). చిన్న కుమారుడు కాచిన పందులమంద ఎవరు?

(1). "................... అతడు పందులను మేపుటకు తన పొలములోనికి వానిని పంపెను ........... నీ ఆస్తిని వేశ్యలతో తినివేసిన ఈ నీ కుమారుడు రాగానే ............." లూకా 15:11-32.

(2). "వేశ్య నోరు లోతైన గొయ్యి యావె శాపము నొందినవాడు దానిలో పడును". సామెతలు 22:14.
(3). "......... వారు గ్రుడ్డి వారైయుండి గ్రుడ్డి వారికి త్రోవ చూపు వారు. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవ చూపినయెడల వారిద్దరూ గుంటలో పడుదురు గదా అనెను". మత్తయి 15:13-14.

(4). " ............. అది వలల వంటిదై, ఉరులవంటి మనస్సును బంధకముల వంటి చేతులును కలిగిన స్త్రీ; దేవుని దృష్టికి మంచివారైనవారు దానిని తప్పించుకొందురు గాని పాపాత్ములు దాని వలన పట్టబడురుదురు". ప్రసంగి 7:26.

(a). "**పందులు** - సాతాను బోధలను వెంబడించే వారి "- చూచన (2 పేతురు 2:1-22).

(b). "**వేశ్యలు** - సాతాను సంఘాలకు" చూచన (ప్రకటన 18:1-4; 22-24).

(c). "**స్త్రీలు/స్త్రీ** - సకల సాతాను సంఘాలకు" - చూచన (ప్రకటన 17:1-6).

(d). "**వ్యభిచారము** - అపవిత్రమైన బోధలకు, అన్యుల దేవుళ్ళ ఆచారాలకు" చూచన (ని.కా. 34:15-16; 2 రాజులు 17:1-23; యెహే. 16:1-29; ప్రకటన 18:1-20).

(e). **పందులు తిను పొట్టు** "ఆహారంకు" - చూచన అని అర్ధం.

**పందులు తిను పొట్టు:** 1 తిమోతి 4:1-2 ప్రకారం దయ్యాలు బోధకులలో నుండి భోదిస్తున్నందున ఆ బోధలను పందులు తిను పొట్టు అని నిర్ధారించవచ్చును (1 థెస్సలో. 2:1-3; 2 తిమోతి 4:1-4; 2 కొరింథీ.2:11, 2:17; 4:1-4). మీరు తినే ఆహారం ఎలాంటిదో ఆలోచించండి, లేకుంటే మీ ఆహారానన్ని దేవుడు శపిస్తారు (రోమా 11:1-12).

పైవాటిని బట్టి తప్పిపోయిన కుమారుడు అంటే జీవగ్రంధం లో పేర్లు గలభ్రష్టులైన విశ్వాసులు, భ్రష్టులైన సేవకులు అని అర్ధము. పందులను మేపుట లేక కాయుట అంటే - వేశ్య సంఘాలలో లోని విశ్వాసులకు బోధించుట అని అర్ధము. తప్పిపోయిన కుమారుని పేరు జీవగ్రంధం లో ఉన్నందున అనగా యోగ్యుడైనందున మళ్ళీ ఆత్మీయ జీవితమును ప్రారంభిస్తున్నాడు (2 థెస్సలో. 1:1-12; ప్రకటన 3:4). మీ ఆత్మీయ జీవితం ఎట్లున్నది?

### (21). ఆభరణాలు పెద్ద సమస్యే! ఆభరణాలు ధరించవచ్చా? కొంచెం ధరించవచ్చా?

(1). "....... వెండి నగలను, బంగారు, వస్త్రములను ఇమ్మని అడిగి తీసుకొని, మీరు వాటిని మీ కుమారులకును మీ కుమార్తెలకును **ధరింపజేసి** ఐగుప్తీయులను దోచుకొందురనెను." ని.కా. 3:22. (2). "............ వెండి నగలను, బంగారు నగలను **అడిగి తీసుకొనుడని** ప్రజలతో చెప్పుము". ని.కా. 11:1-2. (3). "........... ప్రజలందరూ తమ **చెవులనున్న** బంగారు పోగులను తీసి అహరోను నొద్దకు తెచ్చిరి ........." ని.కా. 32:1-4.

(4). "........... వారి పితరులు చేసిన హేయకృత్యములు వారికి తెలియజేయుము ........." యెహేజ్కేలు 20:1-49. (5). ".......... వీరు ఐగుప్తు దేశములో జారత్వము చేసిరి ........" యెహేజ్కేలు 23:1-3. (6). "............. ప్రజలు ఆ దుర్వార్తను విని దుఃఖించిరి. ***ఎవడును ఆహరణములను ధరించు కొనలేదు***............... హోరేబు కొండయొద్ద తమ ఆభరణములను తీసివేసిరి." ని.కా. 33:1-6. అదీ వాక్యమే - ఇదీ వాక్యమే అనుకొని నశించిపోవద్దు. దేవుని వాక్యము – రెండంచులుగా ఉన్న వాక్యము. అభ్యంతర బండ అనే వాక్యము (యిర్మియా 6:21) మీకు తగిలిందా మీరు ఆత్మీయముగా నశించిపోతారు. చదవండి రోమా 9:14-33; 10:1-3; 11:1-12.

"ఎందుకనగా దేవుని వాక్యం సజీవమై బలముగలదై **రెండంచులుగల** ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి." హెబ్రీ. 4:1-13. కావున ఒక అంచు - జీవం, రెండవ అంచు - మరణం (అభ్యంతర బండ ద్వారా ఆత్మీయ మరణం) - రోమా 9:1-33; 11:1-12; 10:1-3; 2 తిమోతి 2:12-26; 3:1-10; యిర్మియా 6:21. **గమనిక:** "ఆభరణాలు ధరించరాదని బోధిస్తే - స్త్రీలంతా మందిరానికి రారని నేటి బోధకులు ఆ.కా. 1:27; ని.కా. 11:1-2; 21:1-6; 33:1-6; 1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6; ని.కా. 1:1-2లను బోధించుట లేదు.

**సరైన వాక్య విభజన (2 తిమోతి 2:15 = 1 కొరింథీ. 2:13):**

**"యావె"** వారు ఆభరణాలను ***అడిగితీసుకోమన్నారు*** - అనేది సత్యం లేక మొదటి అంచు (ని.కా. 11:1-2). ఆభరణాలను ధరింప చేయండన్నారు - అనేది అసత్యం లేక రెండవ అంచు. ***ఒకవేళ ఆభరణాలను ధరించు కొనమని "యావె" వారు చెప్పితే వాటిని తీసివేయండి అనుట అవివేకం ఆగుతుంది.*** ఆలోచించండి మీరు (1 కొరింథీ. 11:13-16) - ఆభరణాలను చెవులకు ముక్కుకు ధరించుట దేవుని చిత్తమైతే ఆదాము చెవులకు ముక్కుకు, హవ్వ చెవులకు ముక్కుకు చిల్లులు పెట్టి ఉండేవారు (ఆ.కా. 1:27). కావున ఇశ్రాయేలీయులు ఐగుప్తులో అన్యుల ప్రకారం చెవులకు, ముక్కుకు చిల్లులు పెట్టారని స్పష్టముగా తెలియుచున్నది. మెడలో గొలుచు లేక నడుముకు వడ్డాణం అనుమతించబడినవే తప్ప చెవులకు, ముక్కుకు ధరించుటకు అనుమతించబడలేదు (యిర్మియా 2:32; ని.కా. 21:1-6; ద్వి.కా. 15:12-18). 1తిమోతి 2:9-14; 1 పేతురు 3:1-6 ప్రకారం ఏవిధమైన ఆభరణాలు ధరించుటకు అనుమతిలేదు. *కావున ఎంతో నీతి గలవారు ఆభరణాలు ధరించితే అట్టివారు అపవాది పిల్లలని గ్రహించండి* (మత్తయి 13:39, 24-43 = యాకోబు 1:22-26; 4:4; 2:8-13). ధర్మశాస్త్రము ప్రకారం చెవులు, ముక్కు కుట్టుటకు అనుమతి లేదు. నిత్య దాసులకు ఒక్క చెవి  మాత్రమే చిల్లు కలిగివుండాలి. ఆయా చిల్లులో ఏ ఆభరణము పెట్టరాదు (ని.కా. 1:1-6; ద్వి.కా. 15:12-18).

రిబ్కా వారు ఆభరణాలు ధరించారు (ఆదికాండము 24:22, 47, 53-60). లేయా వారు, రాహేలు వారు వీరి దాసీలు ముక్కుకు ధరించారు (ఆదికాండము 35:1-4). అప్పటికి ధర్మశాస్త్రము ఇవ్వబడలేదు.ఇప్పుడు ఖరీదైన వస్త్రాలు ధరించుటకు అనుమతి లేదు (1 తిమోతి 2:9-12; 1 పేతురు 3;1-6). హిందూ స్త్రీలు - తాళి, చుట్లు, బొట్లు, ఆభరణాలు మొదలగు ఆచారాలు పాటించకపోతే వారి భర్తలు ఊరుకోరు. కనుక వారు ధరించినా పర్వాలేదనే బోధలు - సాతాను బోధలు (1 తిమోతి 4:1-2). ధర్మశాస్త్రము ప్రకారం చెవులు, ముక్కు కుట్టుటకు అనుమతి లేదు. నిత్య దాసులకు ఒక్క చెవి  మాత్రమే చిల్లు కలిగివుండాలి (ని.కా. 1:1-6; ద్వి.కా. 15:12-18).

ఏ స్త్రీ నైనా నిత్యరాజ్యమునకు ఏర్పర్చుకొంటే ఆ స్త్రీకి తగిన భర్తను "యావె" వారు జగత్తు పునాదికి ముందు జతపరచి ఉంచుతారు (మత్తయి 19:6), లేకుంటే విడాకులు తప్పవు (1 కొరింథీ. 7:15). 666 ముద్ర వేయించుకొంటే హిందూ భర్తలు ఊరుకోరు కావున 666 ముద్ర వేయించు కొనిన హిందూ స్త్రీలకు వినహాయింపు ఉంటుంది అనుకొనుట తమ్మునుతాము మోసగించుకొనుటగును (ప్రకటన 14:11-12; 1 కొరింథీ. 3:18; గలతీ. 6:3). అవివేకము గల వారికి (మార్కు 7:1-23) దేవుని రాజ్యము లేదు. యూదా స్త్రీలకు లేని మినహాయింపు రోమా స్త్రీలకూ, గ్రీకు స్త్రీలకూ, పర్షియా స్త్రీలకూ, బబులోను స్త్రీలకూ, హిందూ స్త్రీలకు ఉండదు. యూదా స్త్రీలనే రేప్ కు అప్పగించారని మరచిపోవద్దు (యెషయా 13:16; వి.వా. 5:11; జెకర్యా 14:2)!

**గమనిక:** ఆది జంట - పండుకు పడిపోయినట్లు నేడు - కలిమికి (లూకా 12:15), **ఆభరణాలకు,** హేయమైన రొయ్యలకు, పీతలకు, సొరలకు, మలము తినే కోళ్లకు, మలము తినే ఫారం కోళ్లకు ***వాటి గ్రుడ్లకు పడిపోయారు*** (2 పేతురు 3:15-17). మీరు దేనికి పడిపోయారు? సినిమాలకా? సీరియల్ కా? గ్రుడ్లకా? ముక్కలకా? బోధలకా? కులానికా? ఆచారాలకా? అయోగ్యులను ఏర్పర్చుకొనుటకు దేవునికి జ్ఞానం లేదనుకొంటున్నారా (2 తిమోతి 2:12-13; సం.కా. 14:12; లూకా 19:27)? సర్పం విత్తిన విత్తనం - మీలో ఉంటె అని ఫలించక తప్పదు (మత్తయి 13:24-25, 39).

### (22). అపొస్తలుల కాలములోను ఆ తర్వాత ఉండబోవు దుర్బోధలు:

1). ఆబీబు 14 నాడు (అనగా 13 సాయంకాలమునుండి 14 సాయంకాలము వరకు. ఉదా: లే.కా. 23:32) జరుగు పస్కా పండుగను ఆబీబు 15వ దినము నాడు (అనగా 14 సాయంకాలమునుండి 15 సాయంకాలము వరకు. ఉదా: లే.కా. 23:32) చేయుచున్నారు (యోహాను 18:28). ఇలా చేయువారు కొట్టివేయబడతారు చదవండి సం.కా. 9:13.

(2). పులియని రొట్టెల పండుగలో వచ్చిన వారపు సబ్బాత్ నాడు (శనివారం నాడు) పులిసిన ఆహారము తినుట అనగా శుక్రవారం నాడు వండుకొనిన ఆహారం తినుచున్నారు (లూకా 23:56).

(3). దేవదూతలు లేరు, ఆత్మ లేదు (అపో.కా. 23:8; యెహే. 3:20; రోమా 9:33; యిర్మియా 6:21).

(4). పునరుద్ధానము లేదు (లూకా 20:27; 1 కొరింథీ. 15:12-19; 2 తిమోతి 2:17-18; కొలొస్స. 2:8).

(5). అన్యులు సున్నతి పొందాలి, పొందుచున్నారు. ఇశ్రాయేలీయులవలె సున్నతి పొందుట నిత్య నిబంధనని చెప్పుచున్నారు (ఆ.కా. 17:27; అపో.కా. 15:1; గలతీ. 5:2, 11; 6:12).

(6). నీకొలాయితుల బోధలు పాటించారు (ప్రకటన 2:6,15).

(7). బిలాము బోధలు పాటించారు (ప్రకటన 2:14).

(8). అంత్యదినాలలోని నీకొలాయితుల బోధలు, బిలాము బోధలు అనగా దయ్యాలబోధలు (1 తిమోతి 4:1-2) అనగా సాతాను సేవకుల బోధలు (2 కొరింథీ. 11:4, 13-15) కొన్ని తెలియజేస్తున్నాము అవి ఏవనగా కొంచెము ఆభరణాలు ధరించ వచ్చును, దేవుడు పై రూపాన్ని చూడడు (1 సమూయేలు 16:7; గలతీ. 2:6; ఆ.కా. 24:22, 30, 47, 53; 35:4; ని.కా. 3:22; యెషయా 3:1623; న్యా.ప. 8:24; యిర్మియా 2:32).

(9). క్రిస్టియన్ సర్టిఫికెట్/జుడాయిజం సర్టిఫికెట్ MRO నుండి పొందనవసరం లేదు (మత్తయి 10:32-33; 1 పేతురు 4:16-19; 2 తిమోతి 212-13).

(10). టాటూ, గోరింటాకు వేసుకొనవచ్చును, పచ్చబొట్లు వేసుకొనవచ్చును (లే.కా. 19:28) ధర్మశాస్త్రము కొట్టివేయబడినది (కొలొస్స. 2:13-17; ఎఫెసీ. 2;11-20).

(11). ప్రార్థనచేసుకొని బొట్టు పెట్టుకొనవచ్చును, శిలువ ధరించవచ్చును, ప్రార్థనచేసుకొని కొబ్బరికాయ మరియ వారి కొకటి, యేసు వారి కొకటి కొట్టవచ్చును, ప్రార్థనచేసుకొని హేయమైన రొయ్యలను, పీతలను, సొరలను, మలము తినే నాటు కోళ్లను, మలం తినే ఫారం కోళ్లను, వీటి గ్రుడ్లను తినవచ్చును (రోమా 14:1-23; 1 తిమోతి 4:1-5 X అపో.కా. 10:14; యెషయా 66:17).

(12). సినిమా పాటలను కాపీ చేసి ఆ శైలిలో మెస్సియా వారిని స్తుతించవచ్చును (ద్వి.కా. 12:1-5).
(13). విగ్రహాలకు పెట్టినవి ప్రార్థనచేసుకొని తినవచ్చును (1 కొరింథీ. 8:1-10; 10:14-22, 32; ప్రకటన 2:14, 20-23).

(14). విగ్రహాల పేర్లను, ఆయా దేవుళ్ళ, దేవతల పేర్లను, ఆయా కుల, మత పేర్లను గెజెట్ లో మార్చుకొనరాదు (1 కొరింథీ. 10:14 X ద్వి.కా. 7:24-26; 12:1-5; యెహోషువ 23:7; ని.కా. 23:13).

(15). కలిపి చెరిపిన అనేకమైన బోధలు అనగా జనవరి 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, ఆదివారము - పునరుద్ధానదినము, డిసెంబర్ నెలలో - క్రీస్తువారి పుట్టిన రోజు, బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి, శ్రీమంతం, సిగ్గుబిళ్ళ, దిష్టిబొట్టు, పట్టీలు, తాళి, చుట్లు, బొట్లు మొదలగువాటిని పాటించవచ్చును. ఏవిధముగానైతేనేమి సువార్త ప్రకటించుట

జరుగుచున్నది. **గమనిక:** "నలుగురితో నా - కులంతో గో - అనేది నేటి క్రైస్తవుల నీతి". చదవండి 2 తిమోతి 2:12-26; 4:1-4; 2 కొరింథీ. 2:11, 17; 4:1-4; 1 తిమోతి 4:1-2; ప్రకటన 3:1-2; గలతీ. 4:8-11; కొలొస్స. 2:8, 20-22; ఎఫెసీ. 4:17-24; 1పేతురు 4:1-5 మొ.వి.

### (23). రహస్యముగా తేబడి దొంగతనముగా ప్రవేశించిన వారేమి బోధిస్తారు?

సకల విధములైన తప్పుడు బోధలను బోధించువారంతా - రహస్యముగా జొరబడినవారే. అపొస్తలులు బోధించని బోధలను భోదించేవారిని - **కొందరు రహస్యముగా జొరబడ్డారని వ్రాయబడినది** (యూదా 4; గలతీ. 2:1-5; 2 పేతురు 2:1-4). ఈనాడున్న సకల అబద్ధ బోధలన్ని - రహస్యముగా భోధించుటలేదు, బహిరంగముగా బోధిస్తున్నారు.

**ఉదాహరణకు:** జనవరి - 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్ మొ.వి. వీటితోపాటు అన్యులు పాటించే పుట్టిన రోజు, బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి, శ్రీమంతం, సిగ్గుబిళ్ళ, దిష్ఠిబొట్టు, పట్టీలు, తాళి, చుట్లు, బొట్లు మొదలగునవి పాటిస్తున్నారు (2 రాజులు 17:1-41). *దీనినిబట్టి అబద్ధబోధకులు, వారి విశ్వాసులు అపొస్తలుల బోధలను, "యావె" వారి బోధలను కాళ్లతో త్రొక్కువారని ఋజువైనది ( హెబ్రీ. 10:29-31).*

### (24). అబద్ధ ప్రవక్తలు (మత్తయి 7:13-23):

సకల **అబద్ధ బోధలను** బోధిస్తూ అనేకులైన విశ్వాసులను కలిగిన బోధకులనే "అబద్ధ ప్రవక్తలు" అంటారు. వీరు మీకు తెల్సు! ***వీరిలో కొందరికి చాలా వరాలున్నాయి.*** అందుకే మోసపోవుచున్నారు - తప్పదు మరి (1 కొరింథీ. 11:19; మార్కు 9:38; మత్తయి 7:13-23; 24:11, 24; ప్రకటన 19:20; 13:1-18). అపొస్తలులు సేవచేస్తున్నప్పుడే అపొస్తలులను విడచి అబద్ధప్రవక్తల సంఘాలలోకి వెళ్లిపోయారు (2 తిమోతి 1:15; 4:16). దానినిబట్టి అబద్ధ ప్రవక్తలకు ఎన్నివరాలున్నాయో, అబద్ధప్రవక్తల బోధలు ఎంత బాగుంటాయో మీరే వూహించుకోండి. **ఉదాహరణకు:** (1) నీటిలో ముంచే బాప్తిష్మము కంటే చిలకరించే బాప్తిష్మము అను బోధ అనుకూలమైన బోధ కాదా (2 తిమోతి 4:1-4)?

(2). దేవుడు పైరూపాన్ని చూడడు కనుక కొన్ని ఆభరణాలు ధరించవచ్చు అనే బోధ అనుకూలమైన బోధ కాదా? (3). ప్రార్థనచేసుకొని హేయమైన ఆహారమును అనగా నాటు కోళ్లు, ఫారం కోళ్ళు, వాటి గ్రుడ్లను, రొయ్యలను, పీతలను, సొరలను, పందిని, సీమపందిని తినవచ్చును అనే బోధ అనుకూలమైన బోధ కాదా? (4). మెల్కిసెదకు క్రమములో దశమ

భాగమును, ప్రధమ ఫలములను, మొదలగు వాటిని ఇవ్వరాదను బోధ అనుకూలమైన బోధ కాదా? (5) జనవరి - 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్ అను కల్పిత బోధలు అనుకూలమైన బోధలు కావా? (6). పుట్టిన రోజు, బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి, శ్రీమంతం, సిగ్గుబిళ్ళ, దిష్ఠిబొట్టు, పట్టీలు, తాళి, చుట్లు, బొట్లు మొదలగు అన్యుల ఆచారాలు అనుకూలమైన బోధలు కావా (2 రాజులు 17:1-41)? నీతి కోసము నిలబడితే శ్రమలుంటాయి (హెబ్రీ.12:5-17).

(7). క్రిష్టియన్ సర్టిఫికెట్ పొందకపోయిన (రోమా 16:18) దేవుని రాజ్యం పొందగలరు అనే బోధ అనుకూలమైన బోధ కాదా (మత్తయి 10:32-33)? (8). కుల తోకను, మత తోకను, ఆయా దేవుళ్ళ, దేవతల పేర్లు గెజెట్ లో (రోమా 16:17) మార్చుకోనవసరం లేదు అనే బోధ అనుకూలమైన బోధ కాదా? (9). టాటూ, గోరింటాకు వేసుకోవచ్చు అనే బోధ అనుకూలమైన బోధ కాదా? (10). సినిమాలు, సీరియల్ చూడవచ్చు అనే బోధ అనుకూలమైన బోధ కాదా? (11). దేవుడు, ప్రభువు, ఆమేన్ అనరాదు అనే బోధలు కొందరికి క్రొత్త వైన్ లా, మజాగా, అదేదోలా, కిక్ ఇచ్చినట్లు అనుకూలంగా లేవా? (12). సున్నతి పొందడంటే మరికొందరికి - ఖుషిగా లేదా? ఈ విధముగా బోధించి అబద్ధ ప్రవక్తలు సంఘాన్ని నింపుచున్నారు. అపొస్తలుల బోధ అబద్ధప్రవక్తలకు, విశ్వాసులకు అవసరం లేదు (మత్తయి 15:13-14). అది అసలు సంగతి (లూకా 13:23-24)! **సర్పం విత్తిన విత్తనం - ఫలించక తప్పదు** (మత్తయి 13:24-25, 39 = అపో.కా. 15:1).

**(25). దయ్యాల బోధలు (1 తిమోతి 4:1-2):**

దయ్యాలు ప్రత్యక్షంగా చర్చి లోకి వచ్చి బోధించవు, **దేవుని సేవకులలో ప్రవేశించి బోధిస్తాయి** (1 తిమోతి 4:1-2; 2 కొరింథీ. 11:4, 13-15). ఎప్పుడైనా చూచారా? చూడండి మరి, సీరియల్ అయ్యాక! **దయ్యాలు** దేవుని సేవకులలోకి ప్రవేశించినట్లే ***విశ్వాసులలోకి ప్రవేశించి సకల తప్పుడు బోధలను పాటించునట్లు ప్రేరేపిస్తాయి*** (యోహాను 13:27-30; ఎఫెసీ. 2:1-2 = మత్తయి 3:7; 13:39; 12:34; 23:33). అదేంటో చూడండి సినిమా అయ్యాక!!

**ఉదాహరణకు: "హేయమైనవి ఇష్టంగా తింటూ - ఆవు మాంసము ఇష్టం లేదని చెప్పేవారిలో ఉండేది దురాత్మ (ఆ.కా. 18:7-8)!** ఈ దురాత్మను ఇప్పుడైనా చూచారా? చిత్ర, విచిత్రంగా ఉంటాది. ద్రాక్ష పండ్లను తినమంటాది - కొంచెం వైన్ త్రాగితే ఘోరపాపం చేసినట్లు ప్రేరేపిస్తాది? చూసారా ఈ వింత దయ్యాన్ని (1 తిమోతి 5:23; మత్తయి 11:19)? మలం తినే కోళ్లను, వాటి గ్రుడ్లను, మలం తినే ఫారం కోళ్లను, వాటి గ్రుడ్లను తినేటప్పుడు అపవిత్రమయ్యామని ప్రేరేపించదు కానీ - ఆవు మామాసము తింటే కులం పరువు పోతుందని,

అది ఇష్టం లేదని ప్రేరేపిస్తాది. ఏనాడైనా చూసారా ఈ కంపు దయ్యాన్ని? ఐస్ క్రీమ్ ఎందుకు ఇష్టపడ్డారు? మష్రూమ్ కూర తినడానికి ఎందుకు ఇష్టపడ్డారు? దెయ్యం ఎలా ప్రేరేపిస్తుందో చూసారా (1 తిమోతి 4:1-2)? దయ్యం పేరేపించుట ఇంకా వదలలేదు, ఇంకేమి ప్రేరేపిస్తాదో చూడండి. అన్యులు - సున్నతి పొందాలనుకొనుట (అపో.కా. 15:1-24; గలతీ. 6:3), "యావె" వారు "యాషువ" వారు కాదనుకొనుట (1 తిమోతి 3:16), క్రిష్టియన్ సర్టిఫికెట్ పొందకపోయిన (రోమా 16:18) పర్వాలేదనుకొనుట, కుల తోకను, మత తోకను, ఆయా దేవుళ్ళ, దేవతల పేర్లు గెజెట్ లో (రోమా 16:17) మార్చుకోనవసరం లేదనుకొనుట, జనవరి 1 - క్రొత్త సంవత్సరమనుకొనుట, లెంట్ - 40 దినాల క్రీస్తువారి ఉపవాస మనుకొనుట, గుడ్ ఫ్రైడే - శిలువవేయబడిన రోజనుకొనుట, ఆదివారము – పునరుద్ధాన దినమనుకొనుట, డిసెంబర్ నెలలో - క్రీస్తువారు జన్మించారు అనుకొనుట – ప్రేరేపణే, దయ్యాల బోధలే (1రాజులు 22:21-28; లూకా 19:27; 1 తిమోతి 4:1-2)! ***సర్పం విత్తిన విత్తనం - మీలో ఉంటె తప్పదు*** (మత్తయి 13:24-25, 39).

**(26). పిలువబడినవారు అనేకులు - ఏర్పర్చబడినవారు కొందరే:**

"........... కాగా పిలువబడినవారు అనేకులు ఏర్పర్చబడినవారు కొందరే.........". మత్తయి 22:14. సర్పం విత్తిన విత్తనం - మీలో ఉంటె అని ఫలించక తప్పదు (మత్తయి 13:24-25, 39)

**పిలువబడినవారు (మత్తయి 22:14):** "యావె గ్రంధం" లో వ్రాయబడిన బోధలను పాటించరు. విశ్రాంతిదినం (గలతీ. 2:14; మీకా 4:1-2; జెకర్యా 8:23; అపో.కా. 26:23; రోమా 2:24-29; 3:31; 11:13-23), పండుగలు (1 కొరింథీ. 5:6-8) మొదలగు ఆజ్ఞలను పాటించరు. "యావె గ్రంధం" లో వ్రాయబడని సకల అనుకూలమైన బోధలను, కలిపిచెరిపిన బోధలను, అన్య ఆచారాలను పాటిస్తారు, వెంబడిస్తారు. ఉదాహరణకు: జనవరి - 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్, శుక్రవారం - శిలువవేయబడిన దినము, ఆదివారము - పునరుద్ధానదినము అను కల్పిత బోధలను పాటిస్తారు. అంతేకాదు పుట్టిన రోజు, బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి, శ్రీమంతం, సిగ్గుబిళ్ళ, దిష్టిబొట్టు, పట్టీలు, తాళి, చుట్లు, బొట్లు మొదలగు అన్యుల ఆచారాలు పాటిస్తారు. పిలువబడినవారు ప్రతీ చోట ఉంటారు. ప్రతీ ఊరిలోను ఎన్నో చర్చ్ లు, విస్తారమైన మంద ఉంటుంది (లూకా 8:32; 15:15; 2 పేతురు 2:22; మత్తయి 7:13-23; లూకా 13:23-24).

**ఏర్పర్చబడినవారు (మత్తయి 22:14):** "యావె గ్రంధం" లో వ్రాయబడిన అన్నిబోధలను పాటిస్తారు. పరిశుద్ధ నామములు ఉపయోగిస్తారు. అనగా "యావె, యాషువ, మెస్సియా" అని పలుకుతారు. "యావె గ్రంధం" లో వ్రాయబడిన విశ్రాంతిదినం (లూకా 11:25-28; గలతీయ. 2:14;

మీకా 4:1-2; జెకర్యా 8:23; అపో.కా. 26:23; రోమా 2:24-29; 3:31; 11:13-23), పండుగలు (1 కొరింథీ. 5:6-8) మొదలగు ఆజ్ఞలను పాటిస్తారు (ఎఫెసీ. 2:20-22; అపో.కా. 26:23; రోమా 3:31). దేవుని గ్రంధాల్లో లేని వాటిని పాటించరు.

**ఉదాహరణకు:** జనవరి - 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్, శుక్రవారం - శిలువవేయబడిన దినము, ఆదివారము - పునరుద్ధానదినము అను కల్పిత బోధలను పాటించరు. అంతేకాదు పుట్టిన రోజు, బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి, శ్రీమంతం, సిగ్గుబిళ్ళ, దిష్టిబొట్టు, పట్టీలు, తాళి, చుట్లు, బొట్లు మొదలగు అన్యుల ఆచారాలను పాటించరు (లే.కా. 18:1-5; గలతీ. 4:8-11; కొలొస్స. 2:8, 20-22; ఎఫెసీ. 4:17-24; 2 కొరింథీ. 5:17; 1 పేతురు 4:1-5). ఎవరైనా అన్యఆచారాలు పాటిస్తే - వారు పందుల మందలోని వారే! ఏర్పర్చబడినవారు అక్కడక్కడా ఉంటారు. ప్రతీ ఊరిలోను చర్చ్ ఉండదు. ఎక్కడెక్కడో ఒక చర్చ్ ఉంటాది (లూకా 13:23; మత్తయి 18:20). గమనిక: కొందరికి బుద్ధిలేదు (బుద్ధిలేని కన్యక సమాజాలు - మత్తయి 25:1-13) కనుక "యావె" వారి పండుగలను తప్పుడు తారీఖులందు పాటిస్తారు. దేవుడు, ప్రభువు, ఆమేన్ అను పదాలను పలకరు. మలము తినే కోళ్లను, మలము తినే ఫారం కోళ్లను, వాటి గ్రుడ్లను తింటారు. మీరు దేవుని ఏర్పాటులో ఉన్నారా? లేరా? (2 కొరింథీ. 4:1-4). ఋజువుచేయండి? మీరు పిలువబడినవారా లేక ఏర్పర్చబడినవారా? మీరు ఏర్పర్చబడినవారైతే ఏర్పర్చబడిన యూదులతో (గలతీ. 2:14; యోహాను 4:20-24; జెకర్యా 8:23; మీకా 4:1-2) ఎందుకు నడచుటలేదు? మీరు ఏర్పర్చబడినవారికి అంటుకట్టబడినవారా (రోమా 11:13-23)? మీకు దేవుని ఆత్మఉంటే లేఖనాలు అర్థమగుతాయి (రోమా 8:9-14). లేకుంటే? (లూకా 19:27; 2 కొరింథీ 4:1-4).

**గమనిక:** నేటి గొప్ప బోధకులేమి, చిన్న బోధకులేమి వారి సంపాదనలోని 10వ వంతును ఒక యోగ్యమైన సేవకునికి ఇచ్చుటకు, ఒక యోగ్యమైన సేవకుని చీట్లు ద్వారా ఎవ్వరు ఏర్పరుచుకొనుట లేదు కారణం - వీరంతా సాతాను సేవకులు (నెహెమ్యా 10:38; మత్తయి 23:23; అపో.కా. 1:23-26). వీరికి క్రమము లేదు (యూదా 8). ఇంతకీ మీ ప్రయాస (ప్రకటన 19:8-9; ద్వి.కా. 6:25) నిజమైనదా? అక్రమమైన బోధలు చేయువారందరు మోసపోయినవారే (మత్తయి 7:13-23)! రానున్న 666 ముద్రతో ఎలా మోసపోతారో ఇదే అంతే! సాతాను పిల్లలు - ఒక సహోదరునికి బయలు పడిన దానిని అదే సంఘానికి చెప్పినా అంగీకరించరు (ప్రకటన 3:1), మరొక సంఘానికి చెప్పిన అంగీకరించరు (1 కొరింథీ. 14:26-40) కారణము ఈ సంఘాలు ఏనాడో ఆత్మీయముగా చచ్చాయి, కనుక ఇవి దేవుని సంఘాలు కావు - సాతానువి (ప్రకటన 2:9; 3:9). సత్యము నుండి సర్వ సత్యములోనికి నడువని వారంతా సాతాను సంఘానికి చెందినవారే (గలతీ. 5:8-9)!

**(27). అవివేక స్త్రీల ఇళ్ళు ఏవి?**

"....................... పాపభరితులై నానా దురాశల వలన నడిపించబడి, ఎల్లప్పుడును నేర్చుకొనుచున్నను, సత్యవిషయమైన అనుభవజ్ఞానము ఎప్పుడును పొందలేని అవివేకస్త్రీలయొక్క ఇండ్లలోచొచ్చి, వారిని చెరపట్టుకొని పోవువారు వీరిలో చేరినవారు ........ సత్యమును ఎదురింతురు ............ వీరు ఇక ముందుకు సాగరు". 2 తిమోతి 3:1-9.

ఈ సందర్భములో "స్త్రీలు అంటే సంఘాలని ఇల్లు అంటే బానిస ఆత్మీయ స్థితి" అని గ్రహించండి. మత్తయి 12:43-45; 7:24-27; హెబ్రీ. 3:1-7; 1 కొరింథీ. 3;16-17. కనుక నులివెచ్చగా జీవించేవారిని అబద్ధ బోధకులు చెరపట్టుకొని పోతారని అనగా వారి వశములోకి తీసుకొంటారని అర్థము (ప్రకటన 3:16). సర్ప సంతానముకు చెర తప్పదు (2 తిమోతి 2:12-26).

**(28). కలిపినవి - తీసివేసినవి:**

**కలిపినవి (ద్వి.కా. 12:32):** ప్రభురాత్రి భోజనమును **కలిపారు** (ప్రతి నెలకొకసారి, ప్రతి సండే కొకసారి. 3 నెలలకొకసారి), జనవరి - 1, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్ మొ.వి. వీటితోపాటు అన్యులు పాటించే పుట్టిన రోజు, బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరికం, సమర్తి, శ్రీమంతం, సిగ్గుబిళ్ళ, దిష్టిబొట్టు, పట్టీలు, తాళి, చుట్లు, బొట్లు మొదలగునవి **కలిపారు** (2 కొరింథీ. 2:17 = ద్వి.కా. 4:1-2; 12:32; ప్రకటన 22:18-19). సర్పం విత్తిన విత్తనం - మీలో ఉంటె అని ఫలించక తప్పదు!

**తీసివేసినవి (ద్వి.కా. 12:32):** పస్కా పండుగను (సంవత్సరమునకొకసారి = 1 కొరింథీ. 5:6-8) **తీసివేశారు,** ఆభరణాలను ధరించరాదు (1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6; ఆ.కా. 1:27) అను ఆజ్ఞను **తీసివేశారు**, అన్యుల ఆచారాలను పాటించరాదు అను ఆజ్ఞను **తీసివేశారు** (కొలొస్స. 2:8, 20-22; ఎఫెసీ. 4:17-24; గలతీ. 4:8-11; 1 పేతురు 4:1-5; లే.కా. 18;1-5), **మత్తయి 10:32-33ను తీసివేశారు** అందుకే MRO నుండి క్రిస్టియన్ సర్టిఫికెట్ తెచ్చుకొనుటలేదు. ఇంకా ఉన్నాయి.

**విగ్రహారాధనను తీసివేశారు (అపో.కా. 15:20-28; 1 కొరింథీ. 10:14; 1 థెస్సలో. 1:9-10; 1 యోహాను 5:21)** అందుకే ఆయా దేవుళ్ళ, దేవతల పేర్లను గెజెట్ లో మార్చుకొనుటలేదు (ద్వి.కా. 7:24-26; 12:1-5; ని.కా. 23:13; యెహోషువ 23:7). ఇలాంటివెన్నో ఉన్నాయి. సర్పం విత్తిన విత్తనం - మీలో ఉంటె అని ఫలించక తప్పదు! మారుమనస్సు లేని సంఘాలు ఏనాడో ఆత్మీయముగా చచ్చాయి (ప్రకటన 3:1; లూకా 15:24; ఎఫెసీ. 2:1). మీరు ఆత్మీయముగా బ్రతికుంటే మీరెందుకు సత్యము (యోహాను 5:35) నుండి సర్వ సత్యము లోనికి వచ్చుటలేదు (యోహాను 4:34-38; అపో.కా. 18:25-28)? మీరు శాస్త్రుల, పరిసయ్యుల సంఘాలలోనివారు కారా?

**(29). వ్యర్థముగా ప్రయాసపడినవారు:**

"ఎవడైనను ............ దైవభక్తికి అనుగుణ్యమైన బోధను అంగీకరింపక, భిన్నమైన బోధను ఉపదేశించినయెడల వాడేమియు ఎరుగక తర్కములను గూర్చియు, వాగ్వాదములను గూర్చియు **వ్యర్థముగా ప్రయాసపడుచు గర్వాంధుడగును** ............. మంచి పోరాటం పోరాడుము, నిత్య జీవమును చేపట్టుము .............." 1 తిమోతి 6:3-21.

ఈనాడు ఎవరికి తోచినట్లు వారు బోధిస్తున్నారు. ఉద్యోగస్తులు, స్త్రీలు, కొజ్జవాళ్లూ, చిన్న పిల్లలు, రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులు, అన్యులు బోధిస్తున్నారు. మిమ్మును దేవుని సేవకు పిలిస్తే, మిమ్మును దేవుని ఆత్మ ప్రేరేపిస్తే, మిమ్మును దేవుని సేవకు ఏర్పర్చుకొంటే అపొస్తలుల బోధలు ఎందుకు బోధించుట లేదు? అంటే మీరు బలవంతంగా దేవుని సేవలోకి వచ్చారని ఋజువగుటలేదా (యూదా 4)? లేదా దేవుని ఆత్మ సౌలును విడిచినట్లు మిమ్మను విడచిపెట్టినట్లు ఋజువగుటలేదా? మీరు చేసేసేవ అపొస్తలుల బోధకు సరిపడినదని - మీరు ఎవరితో దృవపరచుకొన్నారు (గలతీ. 2:1-10; 2 కొరింథీ, 12:18; 13:8)? మీరు దేవునిచే ఏర్పరచబడిన వారైతే మాతో ఎందుకు ఏకీభవించుట లేదు (యూదా 3; 1 కొరింథీ. 1:10; 2:16; 2 కొరింథీ. 13:11; 1 పేతురు 3:8; 4:1; పిలిప్పీ. 1:27-28; 4:2; 2:2-5; రోమా 8:27; 11:34; 12:16; 15:5-6 X 1 కొరింథీ. 11:19)? మత్తయి 22:21; 23:23; మలాకి 3:7-12 ప్రకారం దేవునివి - దేవునికి ఇవ్వవద్దంటున్నారు (అపో.కా. 26:23; రోమా 3:31). ఇలాంటివారు - ఊరికే ఉద్యోగం ఎందుకు చేయుటలేదు? ఇలా చెప్తే సేవ ఆగిపోతుందనుకొనుచున్నారు. ఆగదు - సరికదా మీ మీదకు శాపం వస్తాది! మీ బోధకు సర్ప సంతానము ఎవరో తెలుస్తున్నారు (లూకా 16:29-31; ప్రకటన 11:1-12; సం.కా. 16:1-40;1 కొరింథీ. 15:19; తీతు 1:10; 3:9; యాకోబు 1:26; 2:20). ఆలోచించండి!

**(30). విగ్రహారాధన అదేనా? ఇది విగ్రహారాధన కాదా?**

(1). "........ విగ్రహముల వలన అపవిత్రత .......". అపో.కా. 15:20 = యెహేజ్కేలు 16:26-29; 43:9.

గమనిక: అంటే విగ్రహాలకు అర్పించినవి తినకూడదు, మొ.వి - 2 ది.వృ. 21:11.

(2)."......... విగ్రహారాధనకు దూరముగా పారిపోవుడి ............". 1 కొరింథీ. 10:14.

గమనిక: అంటే విగ్రహాల పేర్లను గెజెట్ లో మార్చుకొనాలి, మొ.వి = ప్రకటన 2:20; 19:2.

(3). "............ విగ్రహముల జోలికి పోకుండా జాగ్రత్త పడుడి ................".1 యోహాను 5:21.

గమనిక: అంటే త్వరగా విగ్రహాలకు చెందినవాటిని విడిచిపెట్టాలి లేకుంటే ప్రమాదం!

(4)."........ మీరు విగ్రహములను విడచిపెట్టి దేవునివైపుకు తిరిగిరి .........". 1 థెస్సలో. 1:1-10.

**గమనిక:** ఆనాడు విగ్రహాలకుచెందిన వాటిని విడచి ఆపై క్రియలలో మాదిరి చూపారు. ఈనాడు కొద్దిమంది తప్ప విగ్రహాల పేర్లను గెజెట్ లో మార్చుకొనుట లేదు. వారంతా దయ్యాల బోధల వలన (1 తిమోతి 4:1-2) మోసపోయి, భ్రష్టులైనారని ఋజువైనది. ఆలోచించండి! విగ్రహాలకు చెందిన వాటిని విడచిపెట్టండి అంటే సంఘానికి రారని, వేరొక సంఘానికి పోతారని అనేకులైన అబద్ధ బోధకులు ఈనాడు - సంఘమంతటిని పులిచిపోవునట్లు చేసారు (గలతీ. 5:9). ఔనా? విగ్రహాలను ఆరాధిస్తేనే విగ్రహారాధన కాదు, వాటి పేర్లు కలిగి యున్నను విగ్రహారాధనగును. కనుక ఏర్పర్చబడిన వారైతే (ఎఫెసీ. 1:1-14) మీరు మీ దేవుళ్ళ, మీ దేవతల పేర్లను గెజెట్ లో మార్చుకొనండి. అంతేకాదు ఏర్పరచబడిన ఇశ్రాయేలీయుల వలె (యిర్మీయా 31:31-33 = గలతీ. 2:14; 1 థెస్సలో. 2:13-14) నడవండి. లేకుంటే మీరు పిలువబడిన వారగుదురు (మత్తయి 22:14).

**(31). దావీదు గుడారము:** www.apostolicfoundation.com లో "అపొస్తలుల బోధ" లో చూడండి (1 థెస్సలో. 5:21; యాకోబు 3:13-18; 4:17; మత్తయి 13:39). ఈనాటి బోధకులు "దావీదు గుడారము" నమూనా ప్రకారం ఆత్మీయ మందిరాన్ని నిర్మించుట లేదు.

## (32). పొలమును కొనుట, 5 జతల ఎడ్లను కొనుట, స్త్రీని వివాహము చేసుకొనుట:

"............. నేనొక పొలమును కొన్నాను........... నేను ఐదు జతల ఎడ్లను కొనియున్నాను .......... నేనొక స్త్రీని వివాహము చేసుకొన్నాను అందుచేత నేను రాలేననెను.................". లూకా 14:15-24. లూకా 14:15-24 ను మత్తయి 22:1-14తో పోల్చితే పొలమును అనగా లోకమును ప్రేమించే వారు, ఎడ్లను అనగా వ్యాపారమును/ఉద్యోగమును ప్రేమించే వారు, స్త్రీని అనగా సాతాను సంఘాలను ప్రేమించే వారు (ప్రకటన 2:9; 3:9) దేవుని రాజ్యమును పొందుకొనలేరు కానీ పెండ్లి వస్త్రాలను (నీతిక్రియలు - ప్రకటన 19:6-9 = మత్తయి 22:11-12) ధరించినవారు దేవుని రాజ్యమును పొందుకొనగలరు. పెండ్లి వస్త్రాలంటే - 10 ఆజ్ఞలని (యెహేజ్కేలు 23:4 = ని.కా. 34:27; 31:18; యిర్మీయా 11:1-5), ప్రవక్తల బోధలని (ఎఫెసీ. 2:20-22), అపొస్తలుల బోదని (అపో.కా. 2:38-47) మీకు తెలుసా (జెకర్యా 8:23; గలతీ. 2:14; రోమా 11:13-23; 3:31; 2:26-29)? అపొస్తలులు బోధించినవి - దాచివేచిన మీకు పెండ్లి వస్త్రాలంటే ఏమి తెల్సు (అపో.కా. 20:27)? మీలాంటివారు ఇశ్రాయెల్ దేశములో ఎవరైనా ఉన్నారా అని ఏనాడైనా ఆలోచించారా?

**(33). ధర్మశాస్త్రమును నేటికీ పాటించాలా?**

(1). "............... ధర్మశాస్త్రమును స్థిరపచుచున్నాము ....................................". రోమా 3:31; గలతీ. 5:3.

(2). "...... ధర్మశాస్త్రము = ఛాయ = మార్గము = ఛాయ ద్వారా.........". హెబ్రీ. 10:1 = యోహాను 14:6.

(3). "............... ఛాయ ద్వారా - మెస్సియా రాజ్యాన్ని పొందుకొనాలి..........................". అపో.కా. 26:23.

(4). "ఛాయ ద్వారా (పండుగల ద్వారా) - మెస్సియా రాజ్యాన్ని పొందుకొనాలి...". 1 కొరింథీ. 5:6-8.

(5). "ఛాయ ద్వారా (ఆజ్ఞలు ద్వారా) - మెస్సియా రాజ్యాన్ని పొందుకొనాలి...........". రోమా 2:26-29.

(6). "ఛాయ ద్వారా (అంటు ద్వారా) - మెస్సియా రాజ్యాన్ని పొందుకొనాలి.........". రోమా 11:13-23.

(7). "ఛాయ ద్వారా (ధర్మవిధులు) - మెస్సియా రాజ్యాన్ని పొందుకొనాలి...". యిర్మియా 31:31-33.

(8). "ఛాయ ద్వారా (విశ్రాంతిదినము ద్వారా) - రాజ్యాన్ని పొందుకొనాలి.....................". గలతీ. 2:14.

(9). "ఛాయ ద్వారా (పవిత్రమైనవి తినుట ద్వారా) - పొందుకొనాలి.....................". 1 తిమోతి 1:3-11.

(10). "ఛాయ ద్వారా (న్యూ మూన్ ద్వారా) - రాజ్యాన్ని పొందుకొనాలి..................". కొలొస్స 2:16-19.

**గమనిక:** అపొ. కా. 26:23; ఎఫెసీ. 2:20-22 ప్రకారం ధర్మశాస్త్రమును పాటించాలి. ప్రవక్తల గ్రంధముల ప్రకారం పాటించాలి. 2 పేతురు 3:15-17 ప్రకారం మీరు ఆత్మీయముగా చనిపోయారేమో. ఛాయ ద్వారా పాటించనివారు శపించబడినారు (యిర్మియా 11:1-5).

**(34). పండుగలు - వాటి మర్మములు:**

(a). పస్కా పండుగ - మెస్సియా వారి మరణము (లే.కా. 23:5 = మత్తయి 26:1-5; 27:62).

(b). పు.రొ.ప. 7 దినములు = 7 సంఘకాలములు (ని.కా. 12:15-20 = ప్రకటన 2,3 అధ్యాయాలు).

(c). పన అల్లాడించుదినము = పరిశుద్ధాత్మకై దీక్ష - ఉపవాసము (లే.కా. 23:9-14 = లూకా 11:13).

(d). 50వ దినము = షవ్వోత్ = ఆత్మ క్రుమ్మరింపు (లే.కా. 23:15-21 = అపో.కా. 2:1-33).

(e). యామ్ తెరువ = రెండవ రాకడ (లే.కా. 23:23-25 = 1 థెస్సలో. 4:16-17).

(f). యామ్ కిప్పూర్ = పాప ప్రాయశిత్తార్థ దినము (లే.కా. 23:26-32 = హెబ్రీ. 9:1-28).

(g). సుక్కోత్ = మెస్సియా జననము (లే.కా. 23:33-44 = లూకా 1అ, 2:1-7).

**గమనిక:** ఛాయ ద్వారానే అనగా విశ్రాంతి దినము, ఆజ్ఞలు, విధులు, కట్టడలు, నిభందనలు, పండుగలను (1 కొరింథీ. 5:6-8) పాటిస్తూ నిత్యరాజ్యమును పొందుకొనాలి.

**(35). ఆలోచించండి:**

**(1).** "మరియు నీతిమంతుడే రక్షించబడుట దుర్లభమైతే భక్తిహీనుడును పాపియు ఎక్కడ నిలుతురు?" 1 పేతురు 4:18.

**(2).** "............ కొలిమి కాలునట్లు అది కాలును, గర్విష్ఠులందరును దుర్మార్గులందరును కొయ్యకాలువలే యందురు ....... కాల్చివేయుదునని ........" మలాకి 4:1.

**(3).** "..... పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి". రోమా 15:4; 2 పేతురు 2:9-10; యూదా 6.

**(4).** "........... ఈ సంగతులు దృష్టంతరూపకములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను ..........." 1 కొరింథీ. 10:6-13.
**(5).** "......... నమ్మకపోయినవారిని తరువాత నాశనము చేసెను." యూదా 5. దేవుని ఆత్మలేకుంటే దేవుని చిత్తప్రకారము చేయలేము - రోమా 8:9-14.

**(6).** "........... నా సేవకుడైన కాలేబు మంచిమనస్సు గలిగి పూర్ణమనస్సుతో నన్ను అనుచరించిన హేతువుచేత అతని ప్రవేశపెట్టెదను ............. సం.కా. 14:20-39.

అర్థమైనదా ఏంతో నీతి, పరిశుద్ధత ఉన్నను, ఎన్నో దానధర్మాలు చేసినా, ఎన్నో ఉపవాసములు చేస్తున్న, ఎన్నో శ్రమలనుభవించి సువార్త సేవలో సహకరించినా, ఎన్నో వరాలు కలిగినా (హెబ్రీ. 6:1-3; మత్తయి 7:12-23; 24:1-26) MRO నుండి క్రిస్టియన్ సర్టిఫికెట్ పొందని వారి పేరును "జీవ గ్రంధములో యావె వారు వ్రాయరు". ఏలయనగా తన వాక్యానికి విరుద్ధముగా "యావె" వారు ఏమీ చేయరు. ఇలాంటివారంతా ఏనాడో ఆత్మీయముగా చనిపోయారు (1 కొరింథీ. 13:1-13; లూకా 19:27; యోహాను 15:22; 2 థెస్సలో. 2:9-13). చదవండి మత్తయి 10:32-33; 2 తిమోతి 2:12-13; 1 పేతురు 4:16-17; యెషయా 5:16-21; లూకా 19:27; అపో.కా. 10:34-36. ఇక చూడండి!

### (36). ఆబీబు 1 - క్రొత్త సంవత్సరమా? జనవరి 1 - క్రొత్త సంవత్సరమా లేక?

"యావె గ్రంధములో (యెషయా 34:16) రెండు రకాలైన క్రొత్త సంవత్సరములున్నవి. **మొదటిది 7వ నెల 1వ దినము:** క్రొత్త సంవత్సరము (ఆ.కా. 1:13-19 = ని.కా. 34:22; లే.కా. 23:23-25 = ద్వి.కా. 11:12). అది ఇశ్రాయేల్ లో వేసవిలో వస్తుంది (యిర్మీయా 41:1; 40:10). **రెండవది ఆబీబు నెల 1వ దినము:** క్రొత్త సంవత్సరము (ని.కా. 12:1-12; 13:1-5 = ద్వి.కా. 11:11-12). ఇది చెట్లు చిగురించే శీతాకాలంలో వస్తుంది (ని.కా. 9:31-32). 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం, దినములు, క్రొత్త సంవత్సరము, చంద్ర దశలు, ఋతువులు సంభవించును (లే.కా. 25:8-9). 1 జనవరి 400 - ఇయర్ ట్రాపికల్ సైకిల్ ప్రకారం సంభవించును కానీ చంద్ర దశలు, ఋతువులు సంభవించవు. 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ "యావె" వారిది. 400 - ఇయర్ ట్రాపికల్ సైకిల్ లోక ప్రజలది (1 యోహాను 2:15-17; యాకోబు 4:4).

**1 జనవరి క్రొత్త సంవత్సరము:** ఇది జానస్ దేవత జ్ఞాపకార్ధ దినము చేసే దినము. **గమనిక:** (1). ప్రకటన 3:1-4; 2 థెస్సలో. 1:5, 11-12; 1 థెస్సలో. 2:11-12; కొలొస్స. 1:3-14; ఎఫెసీ. 4:1-3; రోమా 8:18; దానియేలు 12:1-2, 10; అపో.కా. 13:40-48 ప్రకారం మీకు అర్హతలున్నాయా? (2). అపో.కా. 10:34-36 ప్రకారం మీలో నీతి ఉన్నదా? లేక స్వనీతి ఉన్నదా (రోమా 10:1-3)?

### (37). లాజరు ఎవరు?

దేవుడు జగత్తు పునాదికి ముందుగా ఏర్పర్చుకొనినవారే లాజరు (దేవుడు సహాయము చేసారు) కు సాదృశ్యము. మీరు లాజరు లాంటి వారైతే ఆత్మీయముగా దీనులై ఉన్నారా (మత్తయి 5:3)? దేవుని రాజ్యాన్ని (**షూలమ్మీత్** లాంటి ప్రజలను - ప.గీ. 5:6; లూకా 23:51), నీతిని (ఆజ్ఞలను పాటించు వారిని - 1 థెస్సలో. 2:14) వెదకు చున్నారా - మత్తయి 6:32-33? ఆత్మీయ ఆహారం దొరికేచోటికి (సామెతలు 8:1-2; ప.గీ. 2:8-10) వెళ్ళు చున్నారా (మత్తయి 6:32-33 = 1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12)? కుక్కలనే (పిలిప్పీ. 3:1-3 = ప.గీ. 5:7) అబద్ధ బోధకులవలన గాయపడుచున్నారా? మోషే (ధర్మశాస్త్రము) ప్రకారం, ప్రవక్తల ప్రకారం నడచుచున్నారా? (లూకా 16:19-31; 19:27 = అపో.కా. 26:23; ఎఫెసీ. 2:20-22). ***జెకర్యా 8:23*** ప్రకారం యూదుల చెంగు (ఆజ్ఞలను) పట్టుకొని నడచుచున్నారా? ఈ దినాలలో దేవుని రాజ్యములో ప్రవేశించే వారు బహుశా మండలానికి కొందరు, జిల్లాకు కొందరు ఉంటారేమో (యిర్మీయా 3:14; మత్తయి 18:20; 7:13-14; లూకా 13:23-24; రోమా 2:1-4; 26-29; యెషయా 34:16; 64:1-9; 65:1-2). మీరు (ఎఫెసీ. 1:1-14) **ఏర్పరచబడిన వారైతే** లాజరు కున్నా **యోగ్యతలేవి** (గలతీ. 2:14; 1 థెస్సలో. 2:14)?